
RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 82 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 19-10-2025 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :82 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 19-10-2025 | పేజీలు : 8 | రూ: 2/-

## పాక్ దాడిలో ఆఫ్ఘన్ క్రికెటర్ల మృతి...

### బీసీసీఐ సంతాపం



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఆఫ్ఘనిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్లో ముగ్గురు యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం క్రీడా ప్రపంచంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కబీర్ అఘా, సిబ్ఘతుల్లా, హరూన్ అనే ఈ యువ క్రీడాకారుల మృతి పట్ల భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ దారుణ ఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ కష్టకాలంలో ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ), క్రీడాకారుల కుటుంబాలకు బీసీసీఐ అండగా

తరువాయి 2లో..



## ఉద్యోగులకు దీపావళి బొనాంజా

**నవంబరు 1 నుంచి అమలు**

**రెండు దఫాలుగా పోలీసులకు సరెండర్ లీవ్స్ సొమ్ము చెల్లింపు**

**ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులకు పచ్చజెండా**

**60 రోజుల్లోగా ఈహెచ్ఎస్ పూర్తిగా ప్రక్షాళన**

**తీపి కబుర్లు ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు బంపర్ బొనాంజా ప్రకటించింది. నవంబరు 1 నుంచి అమలయ్యేలా ఒక డీఏ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఫలితంగా ప్రభుత్వంపై నెలకు రూ.165 కోట్ల (ఏడాదికి రూ.1,980 కోట్ల) మేర అదనపు భారం పడుతుంది. పోలీసులకు ఒక విడత సరెండర్ లీవ్స్ సొమ్ము ఇవ్వనుంది. ఈ ఏడాది నవంబరు, 2026 జనవరిలో రెండు దఫాలుగా రూ.105 కోట్ల చొప్పున చెల్లించనుంది. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు సోమవారానికల్లా ఇవ్వనుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌ను ఉద్యోగినులు పదవీవిరమణ చేసేవరకు ఎప్పుడైనా వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ఉద్యోగ సంఘాల కార్యాలయాల భవనాలకు ఆస్తి పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు ఇచ్చింది. ఇప్పటికే ఉన్న బకాయిలన్నీ రద్దు చేసింది. ఉద్యోగుల వైద్య సేవల పథకాన్ని (ఈహెచ్ఎస్) 60 రోజుల్లోగా పూర్తిగా ప్రక్షాళించి మెరుగైన సేవలందించేలా చర్యలు చేపడతామని చెప్పింది. ప్యూన్, వాచ్‌మెన్, అటెండర్, ప్లంబర్, జూనియర్


తరువాయి 2లో..

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా

ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా

కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం


తరువాయి 2లో..

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి

ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్

భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి

తరువాయి 2లో..

### అమెరికాలో 'నో కింగ్స్' నిరసనలు..

## ఎందుకీ పరిస్థితి?




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత దూకుడుగా వ్యవహరిస్తున్న డొనాల్డ్ ట్రంప్.. సంస్కరణల పేరుతో ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వందలాది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన పాలనాతీరు, విధానాలపై అనేక దేశాలతోపాటు స్థానికంగానూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రంప్ నిరంకుశంగా వ్యవహరి స్తున్నారని ఆరోపిస్తూ గతంలో నిరసనలు చేపట్టిన అమెరికన్లు.. 'నో కింగ్స్' పేరుతో అక్టోబర్ 18న మరోసారి దేశవ్యాప్త ఆందోళ నలకు పిలుపునిచ్చారు. యాభై రాష్ట్రాల్లో దాదాపు 2500లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు చేపట్టనుండగా.. పలు ఐరోపా దేశాల్లోనూ వీరికి మద్దతుగా నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**నో కింగ్స్..!**

పాలనా సంస్కరణల నెపంతో ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్‌ను ఏర్పాటు

తరువాయి 2లో..

## దళారీలను నమ్మి మోసపోవద్దు

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

**వీఐపీ దర్శనాల పేరుతో భక్తులను మోసం చేస్తున్న దళారులు**

**టీటీడీ, మంత్రుల కార్యాలయాల అధికారులమని నమ్మబలుకుతున్న కేటుగాళ్లు**

**దళారుల మాటలు నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి**

**దర్శనం, వసతి కోసం అధికారిక వెబ్‌సైట్‌నే ఆశ్రయించాలని సూచన**

**మోసగాళ్లపై ప్రత్యేక డ్రైవ్.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**దళారులు కనిపిస్తే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని భక్తులకు పిలుపు**



**తిరుమల, సిటిజన్ టైమ్స్**

తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవల వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మోసగాళ్లు

తరువాయి 2లో..

### ఏపీ అభివృద్ధి అజెండాగా..

## మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

**మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం**

**ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటన**

**విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం**



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం,

తరువాయి 2లో..

### దేశం నుంచి మావోయిజాన్ని తరిమికొడతాం..

## ఇది నా గ్యారెంటీ


**దేశంలో మావోయిస్టు ఉగ్రవాదాన్ని త్వరలోనే అంతం చేస్తామన్న ప్రధాని మోదీ**

**గత 72 గంటల్లో 303 మంది నక్సలైట్లు లొంగిపోయారని వివరణ**

**గత ప్రభుత్వాల హయాంలో 'అర్బన్ నక్సల్స్' మావోయిస్టులను కాపాడారంటూ విమర్శ**

**ఒకప్పుడు 125 జిల్లాల్లో ఉన్న మావోయిజం ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితమైందని వెల్లడి**

**బాధితుల వేదనను ప్రస్తావిస్తూ ప్రసంగంలో భావోద్వేగానికి గురైన మోదీ**



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

భారతదేశం త్వరలోనే మావోయిస్టు ఉగ్రవాదం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని, ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మావోయిస్టుల హింస ముగింపు దశకు చేరుకుందని ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధిని అడ్డుకుంటూ, పేద

తరువాయి 2లో..

## జుబీన్ మరణం వెనుక వాస్తవాలు వెంటనే తేలాలి

### నివాళులు అర్పించిన రాహుల్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అస్సామీ గాయకుడు జుబీన్ గర్గ్ మరణం విషయంలో వాస్తవాలు వెంటనే తేలాలని, కుటుంబసభ్యులు, అభిమానులకు సింగపూర్‌లో ఆయనకు ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. గువాహటి శివారైన సోనాపుర్‌లోని జుబీన్ సమాధి వద్ద రాహుల్ శుక్రవారం నివాళులు అర్పించారు. అస్సాం సాంప్రదాయ కండువా(గమోసా), పుష్పగుచ్ఛాన్ని జుబీన్ సమాధి వద్ద ఆయన ఉంచారు. కాంగ్రెస్ అస్సాం ప్రదేశ్ అధ్యక్షుడు గౌరవ్ గొగొయ్ సహా పలువురు నేతలు ఈ కార్యక్రమానికి హాజరై ప్రార్థనలు చేశారు. అనంతరం జుబీన్ నివాసాన్ని సందర్శించి కుటుంబసభ్యులను రాహుల్ పరామర్శించారు.

**ఇన్ని రోజుల తర్వాతా?**

రాహుల్ సందర్శనపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. "జుబీన్ మృతిచెందిన 28 రోజుల తర్వాత సంతాపం

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

# జనసేన లెక్కలు పక్కాగానేనట !

పవన్ కళ్యాణ్ కి రాజకీయ అనుభవం లేదని ఆయనకు పెద్దగా వ్యూహాలు తెలియవు అని ఎవరైనా అనుకుంటే పొరపాటు పడినట్లే అంటారు రాజకీయ విశ్లేషకులు. పవన్ 2014 మార్చి లో పార్టీ స్థాపించిన నాటి నుంచి ఈ రోజు వరకూ ఆయన వ్యవహరించిన తీరు పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయాలు చూస్తే కనుక ఆయన రాజకీయ వైఖరి అర్థం అవుతుంది అని అంటున్నారు. 2024 ఎన్నికల్లో పవన్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. బాబు తర్వాత కూటమిలో అంతటి వారుగా ఫోకస్ అవుతున్నారు. ఇదంతా కేవలం ఒకే ఒక్క సారి ఎమ్మెల్యేగా గెలిచిన దానికే జరిగింది అంటే పవన్ రాజకీయం వేరే లెవెల్ అని అంటున్నారు. ఇక చూస్తే పవన్ తెలుగుదేశం బీజేపీతో కలసి కూటమి కట్టారు. ఈ కూటమి ఏర్పాటు కోసం ఒకింత తగ్గారు. తనకు దక్కిన సీట్లను సైతం త్యాగం చేశారు. నిజానికి 2024 ఎన్నికల్లో 24 సీట్లు తీసుకున్నా లేక 21 తీసుకున్నా జనసేనకు సీఎం పదవి అయితే ఇవ్వరు, పైగా పవన్ ఒకసారి కూడా అప్పటికి ఎమ్మెల్యేగా గెలవలేదు, అందుకే అన్నీ ఆలోచించిన మీదటనే బాగా తగ్గారు. అలా తాను సర్దుకునిపోయే నాయకుడిని అని ఎస్టాబ్లిష్ చేసుకోగలిగారు. అదే సమయంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు మంత్రి పదవులు తీసుకున్నారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా అందుకున్నారు. జనసేన విషయంలో తీసుకుంటే ఇది బిగ్ అచీవ్ మెంట్ అనే చెప్పాలని అంటారు. ఆ పార్టీకి ఉన్న ఓటు షేర్ ని కూటమి కట్టడం ద్వారానే ఈ విధంగా సాధించగలిగారు అని అంటారు. ఇక వచ్చే ఎన్నికల్లో మాత్రం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ భారీ ఎత్తున సీట్లను డిమాండ్ చేస్తుంది అని ప్రచారం సాగుతోంది. అప్పటికి పవన్ కళ్యాణ్ కి ఉప ముఖ్యమంత్రిగా అయిదేళ్ల అనుభవం ఉంటుంది. అంతే కాకుండా రాజకీయంగా మరింత రాటు తేలతారు. దానికి తోడు బీజేపీ టీడీపీ పార్టీల రాజకీయ అవసరాలు అనివార్యతలు పవన్ కంటే ఎవరికీ పెద్దగా తెలియవు అని కూడా చెబుతారు. రాజకీయాల్లో ఇవే ఏ పార్టీని అయిన ముందుకు తీసుకుని వెళ్తాయి. కూటమితోనే మళ్ళీ ఎన్నికలకు వెళ్ళాలని టీడీపీ బీజేపీలకు కూడా ఉంది. జనసేన అదే బాహాటంగా చెబుతోంది. దాంతో ఈసారి అధిక సీట్లను డిమాండ్ చేయడం ఖాయమని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్ల పునర్ విభజన జరిగితే ఒకే అదనంగా మరో యాభై సీట్లు పెరుగుతాయి. అలా కాదు అనుకున్నా కూడా ఉన్న 175 సీట్లలోనే కనీసంగా యభై సీట్లను తీసుకుని పోటీ చేయడానికి జనసేన చూస్తుందని అంటున్నారు. ఈసారి ప్రభుత్వం వస్తే మరింత కీలకంగా వ్యవహరించడానికి జనసేన తనదైన వ్యూహాలను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుంటోంది అని అంటున్నారు. ఇక 2029 లో మరోమారు కూటమి అధికారంలోకి వచ్చినా ఈ స్థాయిలో సీట్లు అయితే రావు, కచ్చితంగా టీడీపీ జనసేన ఎమ్మెల్యేల మద్దతు మీద ప్రభుత్వం ఏర్పాటులో ఆధారపడక తప్పదని రాజకీయ విశ్లేషణలు ఉన్నాయి. అదే కనుక జరిగితే జనసేన రొట్టె విరిగి నేతిలో పడినట్లే అని అటున్నారు. అపుడు తమకు దక్కిన భారీ సీట్లతో జనసేన రాజకీయం 2029 తర్వాత వేరే లెవెల్ లో సాగుతుంది అని అంటున్నారు. మొత్తానికి జనసేన లెక్కలు పక్కాగానే ఉన్నాయని చెబుతున్నారు. చూడాలి మరి ఈ రాజకీయ విశ్లేషణలలో రేపటి వాస్తవ దృశ్యాలుగా ఎన్ని ఆవిష్కృతం అవుతాయో.

## దళారీలను నమ్మి మోసపోవద్దు

తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. దర్శన టికెట్లు, వసతి గదుల కోసం కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా ప్రయత్నించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు టీటీడీ ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. ఎవరైనా మధ్యవర్తులు తమను సంప్రదిస్తే, భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

### దేశం నుంచి మావోయిజాన్ని తరిమికొడతాం..

# ఇది నా గ్యారెంటీ

గిరిజనులు, రైతులు, గ్రామస్థుల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టు హింసపై ప్రధాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొందరు బాధితులు ఢిల్లీ వచ్చి, తమ గోడును వినిపించుకోవడానికి ఏడు రోజులు పడిగాపులు కాశారని గుర్తుచేశారు. వారిలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారు కూడా ఉన్నారని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 'అర్బన్ నక్సల్స్' రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని మావోయిస్టుల దారుణాలను కప్పిపుచ్చారని మోదీ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గిందని ప్రధాని తెలిపారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 125 జిల్లాల్లో ఉన్న మావోయిస్టుల ప్రభావం, ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైందని వివరించారు. వాటిలో కూడా అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి కేవలం 3 జిల్లాలు మాత్రమేనని స్పష్టం చేశారు. గడిచిన 72 గంటల్లోనే 303 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో రూ.1 కోటి వరకు రివార్డు ఉన్న కీలక నేతలు కూడా ఉన్నారని వెల్లడించారు. "వీరంతా సాధారణ నక్సలైట్లు కాదు. వారంతా ఇప్పుడు రాజ్యాంగంపై నమ్మకంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నారు" అని మోదీ అన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైందన్నారు. ఒకప్పుడు మావోయిస్టుల అడ్డాగా ఉన్న బస్తర్ వంటి ప్రాంతాల్లో ఇప్పుడు గిరిజనులు 'బస్తర్ ఒలింపిక్స్' నిర్వహిస్తున్నారని, ఇది ఒక సాంస్కృతిక పునరుజ్జీవనానికి సంకేతమని పేర్కొన్నారు. మావోయిస్టు హింసతో దెబ్బతిన్న ప్రాంతాల్లో ఈ ఏడాది దీపావళి భిన్నంగా, ప్రశాంతంగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మావోయిస్టు ఉగ్రవాదం నుంచి దేశానికి విముక్తి కలిగే రోజు ఎంతో దూరంలో లేదని, ఇది తన గ్యారెంటీ అని ప్రధాని పునరుద్ఘాటించారు.

### అమెరికాలో 'నో కింగ్స్' నిరసనలు..

# ఎందుకీ పరిస్థితి?

చేసిన ట్రంప్.. వేలాది మంది ఉద్యోగులను తొలగించారు. జన్మతః పౌరసత్వం, ట్రాన్స్‌జెండర్ల రక్షణ, అక్రమ వలసలు తదితర అంశాల్లో కీలక మార్పులు చేశారు. ఈ క్రమంలో వలసదారులపై అధికారుల సోదాలు వివాదాస్పదంగా మారింది. దీనిపై స్థానికంగా నిరసనలు చేస్తున్న వారిని అడ్డుకునేందుకు అనేక రాష్ట్రాల్లో జాతీయ బలగాలను ట్రంప్ యంత్రాంగం మోహరించడం ఆందోళనలకు మరింత ఆజ్యం పోసింది. మొత్తంగా ట్రంప్ విధానాలు నిరంకుశంగా ఉన్నాయని ఆరోపిస్తున్న అమెరికన్లు.. అధ్యక్షుడికి వ్యతిరేకంగా 'నో కింగ్స్' పేరుతో నిరసనలు మొదలుపెట్టారు. అమెరికాలో రాజులు లేరని, అవినీతి క్రూరత్వానికి వ్యతిరేక పోరాటంలో వెనక్కి తగ్గమంటూ ప్రత్యేక వెబ్‌సైట్‌లో నిరసనల నిర్వాహకులు పేర్కొన్నారు.

**లక్షలాది మంది వీధుల్లో..**

అధ్యక్షుడు ట్రంప్ ఈ జూన్‌లో మిలిటరీ పరేడ్‌కు హాజరైన వేళ దేశవ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి. లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి ట్రంప్ అజెండాకు వ్యతిరేకంగా గళమెత్తారు. సెనెట్ నేత చక్ షుమెర్, మరో చట్టసభ సభ్యుడు బెర్నీ సాండెర్స్ కూడా ఆ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. మూడు వారాలుగా అనేక సేవలు నిలిచిపోవడం, లక్షల మంది ఉద్యోగులపై షట్‌డౌన్ ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితులన్నీ అమెరికన్లలో మరింత ఆగ్రహానికి కారణమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రంప్‌నకు వ్యతిరేకంగా మరోసారి దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమయ్యారు.

**రాజును కాదు..**

ఈ నిరసనలను వైట్‌హౌస్‌తో పాటు రిపబ్లికన్లు తోసిపుచ్చారు. ఈ ర్యాలీల్లో పాల్గొనేవారంతా అమెరికా రాజకీయాలకు దూరంగా ఉండేవారేనని.. ఇవి 'హేట్ అమెరికా' నిరసనలని అన్నారు. తాజా ఆందోళనలపై ఇటీవల ట్రంప్ ఓ కార్యక్రమంలో స్పందిస్తూ.. వాళ్లు చెబుతున్నట్లుగా తాను రాజును కాదన్నారు. మరోవైపు తాజా నిరసనల నేపథ్యంలో ఆయా రాష్ట్ర గవర్నర్లు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యగా జాతీయ బలగాలను రంగంలోకి దించారు.

### ఏపీ అభివృద్ధి అజెండాగా..

# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# ఉద్యోగులకు దీపావళి బొనాంజా

అసిస్టెంట్ తదితర పోస్టుల పేర్లు గౌరవప్రదంగా ఉండేలా రీడిజిగ్నేట్ చేయాలని నిర్ణయించింది. ఉండవల్లిలోని నివాసంలో ఉద్యోగ సంఘాల నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విలేకర్ల సమావేశంలో ఈ తీపికబుర్లు ప్రకటించారు. తొలుత మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ సచివాలయంలో ఉద్యోగ సంఘాల నేతలతో భేటీ అయి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులందరితో మాట్లాడిన సీఎం.. ఆర్థిక ఇబ్బందులున్నా సరే ఉద్యోగులకు చేయాల్సినవన్నీ చేస్తున్నామన్నారు. ఇంకా ఏమన్నారంటే..

**పీఆర్‌సీ బాధ్యత నాది.. :** పీఆర్‌సీ గురించి నాకు వదిలిపెట్టండి. ఆర్థికంగా వెసులుబాటు వస్తే పీఆర్‌సీ ప్రకటించటం రోజుల పని. మీకు సుముఖంగా ఉండేలా చేస్తా. 2004 కంటే ముందు విడుదలైన నోటిఫికేషన్లలో ఎంపికైన వారికే ఓపీఎస్ వర్తిస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ సమస్యను ఎలా అధిగమించాలో చర్చిస్తున్నాం. దీంతోపాటు ఇతరత్రా సమస్యలన్నింటిపైనా మంత్రివర్గ ఉపసంఘం, నేను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

**మన దగ్గర మూలధన వ్యయం తగ్గిపోయింది ..:** రాష్ట్రాలన్నీ ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చు తగ్గిస్తూ, అభివృద్ధిపై ఎక్కువ ఖర్చు చేస్తున్నాయి. ఆ మూలధన వ్యయంతో ఆదాయం పెంచుకుంటున్నాయి. మన దగ్గర మాత్రం మూలధన వ్యయం బాగా తగ్గిపోయింది. ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలనో, మరో పేరుతోనో పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. గత ప్రభుత్వం భవిష్యత్తులో తాగబోయే మద్యాన్ని సైతం తాకట్టు పెట్టి రూ.26 వేల కోట్ల మేర అప్పులు తెచ్చింది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లను తేవటం, ఆర్టీసీ విలీనం వల్ల ప్రభుత్వంపై అదనంగా రూ.10 వేల కోట్ల వేతనాల భారం పడింది. మన రాష్ట్ర సొంత ఆదాయ వనరుల్లో 2023-24లో 93 శాతం మేర ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులకే వెచ్చించాం. 2024-25లో 93.50%, 2025-26లో 99.53% ఖర్చు చేస్తున్నాం. రాష్ట్ర సొంత వనరుల నుంచి రూ.51,442 కోట్లు ఆదాయమొస్తుంటే అందులో రూ.51,202 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్‌కే ఖర్చయిపోతోంది. దక్షిణాదిలో ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఎక్కువ వెచ్చిస్తున్న రాష్ట్రం మనదే. తెలంగాణ 58 నుంచి 38 శాతానికి, తమిళనాడు 63 నుంచి 42 శాతానికి, కర్ణాటక 49 నుంచి 38 శాతానికి తగ్గించుకున్నాయి. ఏపీ మాత్రం దాదాపు 100 శాతం వద్దే ఉంది. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల ఫలితమిది. దీని వల్ల గత ప్రభుత్వంలో 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు డబ్బులివ్వలేదు. భవిష్యత్తు ఆదాయం తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారు. అనుత్పాదక ఖర్చులకే ఆ మొత్తం వెచ్చించారు. జలజీవన్ మిషన్ కింద దేశవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఏపీలో రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేకపోయారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలకు, ఉద్యోగులకు అర్థం కావాలి. ప్రభుత్వం ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తోంది. అందుకే ఈ వివరాలన్నీ వెల్లడిస్తున్నాం.

**గత ప్రభుత్వంలో ఉద్యోగులూ బాధితులే..:** గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులూ బాధితులే. కనీసం సమస్యలు చెప్పుకునేందుకు సమావేశాలు కూడా పెట్టుకోనీయకుండా ఇబ్బందులు పెట్టారు. వారు చేసిన విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని అప్పుడే చెప్పాను. కూటమి అధికారంలోకి రాగానే రూ.15,920 కోట్ల మేర బకాయిలు క్లియర్ చేశాం. గత బకాయిలు రూ.23,550 కోట్లకు సంబంధించిన బిల్లులు అప్‌లోడ్ చేశాం. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు, పింఛన్లు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలన్నింటినీ గాడిలో పెట్టాం. సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. ఉద్యోగులకూ మేలు చేస్తున్నాం. దీపావళి రోజున మీకు శుభవార్త చెప్పాలనే ఇవన్నీ ప్రకటించాం.

**ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధికి రథచక్రాలు ..:** ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధికి రథచక్రాలు. మీరంతా సంపద సృష్టిలో భాగస్వాములవ్వాలి. సంపద సృష్టిస్తే అది మీకే పంచుతా. మా ప్రభుత్వ విధానాల వల్ల రెండో ఏడాదిలోనే రెండో స్థానానికి చేరాం. వచ్చే ఏడాదికి మొదటి స్థానానికి ఎగబాకుతాం. కొన్ని ప్రభుత్వ శాఖల్లో 90 శాతం మేర సంతృప్తి ఉంటే మరికొన్ని 60-65 శాతమే ఉంది. ఆర్టీసీలో డ్రైవర్లు సరైన సమయానికి బస్సులు నడుపుతున్నారు. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు మాత్రం సరిగ్గా పనిచేయట్లేదు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతలమయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు లేకుండా చేశాం. ఉద్యోగులు స్మార్ట్ వర్క్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలి.

## మొదటి పేజీ తరువాయి

### జుబీన్ మరణం వెనుక వాస్తవాలు వెంటనే తేలాలి

తెలిపేందుకు రాహుల్ విచ్చేశారు. అసలు రాకపోవడం కన్నా ఆలస్యంగా రావడం మంచిదే. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకాగాంధీ, పలువురు సీనియర్ నేతలు జుబీన్ అంత్యక్రియలకు హాజరవుతారని భావించాం" అని శర్మ వ్యాఖ్యానించారు. జుబీన్ కేసులో అరెస్టయిన శేఖర్ జ్యోతి గోస్వామి, అమృత్‌ప్రవ మహంతలకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని విధించింది. జుబీన్ మృతి కేసులో విచారణకు మరో మూడు నెలలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టొచ్చని సింగపూర్ పోలీసులు తెలిపారు.

**యూపీలో దళితుల అణచివేత గరిష్ఠ స్థాయికి చేరుకొంది: రాహుల్**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో దళిత వ్యక్తి హరిఓం వాల్మీకిని తీవ్రంగా కొట్టి దారుణంగా హత్యచేసిన ఘటన దేశ ప్రజల మనస్సాక్షిని కదిలించిదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఫతేపుర్‌లో మృతుడి కుటుంబాన్ని కలిసి పరామర్శించిన రాహుల్ బాధిత కుటుంబసభ్యులను కలవకుండా ఆపడానికి అధికారులు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రభుత్వం తప్పు చేసిన వారికి రక్షణ కల్పిస్తూ బాధితులను శిక్షిస్తోంది. న్యాయం చేయాలని కోరుతున్న బాధితులను బెదిరించి ఇంట్లోనే నిర్బంధించారు. భాజపా పాలనలో దళితుల అణచివేత గరిష్ఠ స్థాయికి చేరుకొంది" అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు.

### పాక్ దాడిలో ఆఫ్ఘన్ క్రికెటర్ల మృతి...

నిలుస్తుంది. అమాయకులైన క్రీడాకారులను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం అత్యంత బాధాకరం" అని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు పెట్టుకోకూడదనే తమ పాత నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని బీసీసీఐ మరోసారి స్పష్టం చేసింది. మరోవైపు ఐసీసీ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఒక స్నేహపూర్వక మ్యాచ్ ఆడి ఇంటికి తిరిగి వెళుతున్న ముగ్గురు యువ ప్రతిభావంతులను పొట్టనపెట్టుకోవడం దారుణమని పేర్కొంది. వారి కుటుంబాలకు, ఆఫ్ఘన్ క్రికెట్ సమాజానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది.

**ట్రై సిరీస్ నుంచి తప్పుకున్న ఆఫ్ఘనిస్థాన్**

ఈ పిరికిపంద దాడికి నిరసనగా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంకతో కలిసి ఆడాల్సిన ట్రై-నేషన్ సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండి వేదికగా ఈ సిరీస్ జరగాల్సి ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం జరిపిన ఈ దాడిని ఏసీబీ తీవ్రంగా ఖండిస్తూ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది ఆఫ్ఘనిస్థాన్ క్రీడా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై ఐసీసీ చైర్మన్ జై షా కూడా స్పందించారు. తన స్పందనను సోషల్ మీడియా ద్వారా వెలిబుచ్చారు. "ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన ముగ్గురు యువ క్రికెటర్లు కబీర్ ఆఘా, సిబ్ఘతుల్లా, హరూన్ లు ఒక కిరాతకమైన హింసాత్మక ఘటనలో ప్రాణాలు కోల్పోయారన్న విషయం నన్ను తీవ్రంగా బాధించింది. వారి కలలు, ఆశయాలు అర్థాంతరంగా ముగిసిపోయాయి. దేశం కోసం ఆడాలనే తపనతో, కళ్ల నిండా కలలతో మైదానంలో అడుగుపెట్టిన ఆ యువకుల భవిష్యత్తు ఇలా హింసకు బలికావడం అత్యంత దారుణం. ఇది కేవలం ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ కు మాత్రమే కాదు, యావత్ క్రీడా ప్రపంచానికి తీరని నష్టం. ఎంతో భవిష్యత్తు ఉన్న వర్ధమాన క్రీడాకారులను ఇలా అర్థాంతరంగా కోల్పోవడం జీర్ణించుకోలేని విషయం. వారి ప్రతిభ ఇకపై మైదానంలో కనిపించదనే వాస్తవం గుండెను పిండేస్తోంది. ఈ అత్యంత బాధాకరమైన సమయంలో, నేను ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డుకు, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాదం నుంచి వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కష్టకాలంలో క్రీడా ప్రపంచమంతా వారికి అండగా నిలబడాలి" అని పేర్కొన్నారు.

### పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

### ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చుని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

## చైతన్య జ్యోతి మహిళా వెల్ఫేర్ సొసైటీ

**గాజువాక, సిటిజన్ టైమ్స్, అక్టోబర్, 18:**
గాజువాక నియోజకవర్గం పరిధిలోని స్థానిక ఎస్బిటి హోల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులు సమావేశంలో చైతన్య జ్యోతి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని ప్రత్యేకంగా మహిళల రక్షణకై నడుం బిగించాలని పలువురు మహిళలకు జరిగే అన్యాయాలపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యశోద వాగ్దేవి మాట్లాడుతూ మహిళల రక్షణకై ప్రభుత్వాలు అనేక చట్టాలు చేస్తున్న చట్టాలపై అవగాహన లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అలాంటి ఇబ్బందులు పడుతున్న వారిని చైతన్య జ్యోతి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ అనే సంస్థ మహిళలకు న్యాయ అన్యాయాలపై అవగాహన కల్పించి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని మహిళలకు జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి సమస్యలపై ఎదురుడి నిలబడి వారికి సహాయం చేస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గాజువాక సర్కిల్ ఇన్స్పెక్టర్ అలహార పార్ధసారథి మాట్లాడుతూ మహిళలు ప్రపంచంలో పురుషులతో సహా పోటీ పడుతున్నారని అటు విద్యలను వీటి సాంకేతిక పరిజ్ఞానం పరిశ్రమల స్థాపనలను వివిధ రంగాల్లో తమ ప్రభ ప్రతిభను చాటుకుంటున్నారని తెలియజేశారు అదే విధంగా పలువురు మహిళలు రక్షణ వ్యవస్థలో కూడా ఉన్నారని వారి సేవలు దేశానికి చాలా అవసరమని తెలిపారు చైతన్య జ్యోతి ఉమెన్ సొసైటీ వారు మహిళలకు వారికి జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.

విషయం : చైతన్య జ్యోతి ఉమెన్ వెలఫర్ సొసైటీ – జిల్లా స్థాయి అడ్వకసీ మీటింగ్ నిర్వహించడం జరిగింది






మేము గాజువాక కేంద్రంగా పనిచేస్తున్న చైతన్య జ్యోతి ఉమెన్ వెలఫర్ సొసైటీ తరపున ఈ లేఖ రాస్తున్నాను. మా సంస్థప్రధానంగా మహిళా లైంగిక కార్మికులు మరియు హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులతో పని చేస్తోంది. ఈ సంస్థకు స్వాతి మహిళాసంఘం, బెంగళూరు మార్గనిర్దేశం చేస్తోంది. ప్రస్తుతం మేము సామాజిక రక్షణ ప్రాజెక్ట్ మరియు సీబో బలోపేతం–లీగల్ లిటరసీప్రాజెక్ట్ తో కలసి పనిచేయుచున్నాము. మా కార్యకలాపాల ద్వారా కమ్యూనిటీ సభ్యులకు ప్రభుత్వ పథకాలు, ఐడీలు, బ్యాంకు రుణాలు కల్పించడంలోసహకరిస్తున్నాము. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు 19 మే 2022), గృహహింస నిరోధక చట్టం 2005, అనైతిక రవాణా(నివారణ) చట్టం – 1956, ట్రాన్స్ జెండర్ పర్సన్స్ బిల్ – 2019, ఐపీసీ 377, హెచ్ఐవీ/ఎయిడ్స్ చట్టం – 2017, పని ప్రదేశంలోలైంగిక వేధింపుల నిరోధక చట్టం వంటి ముఖ్యమైన చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాము. ఈ క్రమంలో, జిల్లా స్థాయి అడ్వకసీ మీటింగ్ నిర్వహించవలసిందిగా మనవి చేస్తున్నాము. ఈ మీటింగ్ లో పోలీస్ శాఖ,న్యాయవాదులు, డాపసు , వన్ స్టాప్ సెంటర్, మహిళా %ఇ% శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర సంబంధిత విభాగాలను పాల్గొనేలాసహకరించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.మీరు స్వయంగా హాజరై మా ప్రయత్నానికి మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాము. ఈ మీటింగ్ ద్వారా కమ్యూనిటీ సభ్యులకుచట్టపరమైన అవగాహన, రక్షణ మరియు సాధికారత లభిస్తుంది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యశోద వాగ్దేవి , గాజువాక సర్కిల్ ఇన్స్పెక్టర్ అలహరి పార్థసారథి మరియు స్టీల్ ప్లాంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కేశవరావు మరియు సెక్రటరీ చిరంజీవి ట్రెజరర్ ఈథ గిల్బర్ట్,స్వాతి మహిళా సంఘం (సాతి) ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల సెక్రటరీ పారనాయుడు మరియు చైతన్య జ్యోతి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ మెంబర్ పావని ప్రసన్న ఇతర మెంబర్లు పాల్గొన్నారు.

## సమాచార శాఖ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర

### మొక్కలు నాటిన డీడీ కె. సదారావు, ఇతర ఉద్యోగులు



**ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18**
రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ నెల మూడో శనివారం థీమ్ క్లీన్ ఎయిర్ కు అనుగుణంగా మొక్కలు నాటారు. వాటికి నీరు పోసి రక్షణ కంచెలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉన్న మొక్కలకు హీడింగ్ చేశారు. వాటి వద్ద నీరు నిలిచేలా చుట్టూ గోతులు తవ్వారు. అనంతరం పలువురు వాహనదారులకు క్లీన్ ఎయిర్ కాన్సెప్టై అవగాహన కల్పించారు. కాలం చెల్లిన వాహనాలను వినియోగించరాదని, వాయు కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తదుపరి సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ కె. సదారావు, ఇతర అధికారులు స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రతకు, పచ్చదనం పెంపొందించుటకు, స్వచ్ఛాంధ్ర సాధనకు నిబద్ధతతో కృషి చేస్తామని ప్రతినబూనారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో నారాయణరావు, ఏపీఆర్వో శ్రీనివాసరావు, ఏఐఈ రామకృష్ణ, కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణమును పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత

### స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత



**భీమిలి, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18**
పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని 5 వ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. ఈరోజు వార్డ్ పరిధి లో గల స్వతంత్రనగర్ కాలనీ ఓపెన్ జిమ్ పార్కు లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్టాండన్ కమిటీ మెంబర్ అయిన మొల్లి హేమలత పాల్గొని పర్యావరణమును పరిరక్షించుకోవడం మానవ మనుగడికి అవసరమని, కావున ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించుకోవాలని, అలాగే పర్యావరణానికి పెనుముప్పు అయినా ప్లాస్టిక్ వాడకమను నిషేధించాలని, ఈ ప్లాస్టిక్ అనేది భూమిలో అంత తొందరగా కలవదని కావున దీనివలన మొక్కల ఎదుగుదల క్షీణిస్తుందని దీనిపై ఇప్పటినుండే ప్లాస్టిక్ ని నిషేధించి మన భవిష్యత్తు తరాలకు ఒక మంచి సందేశం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోనే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అందరూ తమ ఇంటి పరిసరాలలో ఎప్పుడూ శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని, అలా చూసుకోవడం వల్ల అందరూ పూర్తి ఆరోగ్యంగా ఉంటారని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె తెలిపారు. అనంతరం పార్కు ఆవరణలో స్థానిక మహిళలతో కలిసి కార్పొరేటర్ హేమలత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు జోగేశ్వరరావు పాత్రో, కొత్తల శ్రీనివాసరావు స్థానిక మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

**– విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**సీతమ్మ దార, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18:**
దీపావళి అంటేనే ఆనందాల వెలుగులని, అందరూ జరుపుకునే ముఖ్య పండుగలలో దీపావళి ఒకటని, దీనిని నగర ప్రజలు ఎంతో సంతోషంగా కుటుంబమంతా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. దీపావళి సందర్భంగా నగర ప్రజలు దీపావళిని కాలుష్య రహిత దీపావళిగా, హరిత దీపావళిని స్వచ్ఛ దీపావళిగా శుభ దీపావళిగా జరుపుకోవాలని తెలిపారు. చంటి పిల్లలు, గుండె వ్యాధులు కల వారికి , వృద్ధులకు ఎటువంటి హాని కలకకుండా , భయభ్రాంతులకు గురి చేయకుండా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని కోరుతూ నగర ప్రజలకు మేయర్ దీపావళి శుభాకాంక్షలను తెలిపారు.



## స్వచ్ఛమైన అరకుతోనే పర్యాటక ఆకర్షణ



**అరకు, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18:**
అరకు స్వచ్ఛంగానూ, పరిశుభ్రంగానూ ఉంటేనే పర్యాటకులను ఆకర్షించుకోగలుగుతామని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలలో ప్రతి మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అరకులోని స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసర ప్రాంతాలలో చెత్తను ఏరి ప్రజలకు అవగాహన కల్పించిన అనంతరం ముందుగా పరిసర ప్రాంతాలలో చెత్తను ఏరి ప్రజలకు అవగాహన కల్పించిన అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ అరకుకు ప్రపంచ స్థాయిలో బ్రాండ్ ను క్రియేట్ చేసిన చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకలను ఆకర్షించేలా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ పేరును కాపాడుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అరకును పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచగలిగితే ప్రపంచవ్యాప్త పర్యాటకులను మరింత ఆకట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం పర్యాటకానికి అధిక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో హోం స్టే లు ఏర్పాటు చేస్తున్న ఈ తరుణంలో మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ఉంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగం పంచుకోవాలన్నారు. మన దేహం ఎంత పరిశుభ్రంగా ఉండాలని ఆలోచిస్తున్నామో మన పరిసరాలు, సమాజం పరిశుభ్రంగా ఉండాలని తపన పడాలన్నారు. నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కోసం ప్రత్యేక ప్రణాళికల సిద్ధం చేస్తే ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర గా నామకరణ చేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం కూడా ఒక బాధ్యత అన్నారు. దాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా స్వీకరించాలని చెప్పారు. వాయు కాలుష్య నివారణ వ్యక్తిగత క్రమశిక్షణతోనే సాధ్యమవుతుందన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే వాహనాలు ఉపయోగించేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18 గోపాలపట్నం**
వైకాపా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ– కోటి సంతకాల సేకరణ అనే ప్రజాఉద్యమం అక్టోబర్ 10 నుండి నవంబర్ 22 వరకు చేపట్టటం జరిగింది. అందులో భాగంగ మాజీ శాసనసభ్యులు,పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మల్ల విజయప్రసాద్ ఆదేశాల మేరకు ఈరోజు 61వ వార్డు వైకాపా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపురం ఆంజనేయస్వామి గుడి వద్ద కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుస అప్పల రెడ్డి,పిలక వెంకటేష్ రెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మందుగుండు అమ్మితే కఠిన చర్యలు తప్పవు.

### పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ.




**మధురవాడ, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18:**
దీపావళిసామాగ్రి అనుమతులు తీసుకోకుండా ఎవరైనా అమ్మినా, నిబంధనలు పాటించకపోయిన వారిపై చర్యలు తీసుకోకతప్పదని పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ హెచ్చరించారు. ఈసందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ... మందుగుండు సామగ్రి బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు పోలీస్, అగ్నిమాపకశాఖ, జీవీఎంసీ,నుంచి తప్పసరిగా అనుమతులు తీసుకోవాలని ఎట్టిపరిస్థితులలోనూ అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి అమ్మకాలు నిర్వహించరాదని, పరిమితి మించి స్టాక్ ఉంచుకోకూడదని, పి.ఎం.పాలెం పి.ఎస్ పరిధిలో ఇప్పటివరకు 36 స్టాల్స్ కు అనుముతుల కోసం దరఖాస్తులు వచ్చాయని, లైసెన్సులు పొందిన వారు జీవీఎంసీ 5వ వార్డు పరిధి మధురవాడ, ఓజోన్ వ్యాలీ రోడ్డులో మరియు అనుమతి పొందిన ప్రాంతాలలో.. మాత్రమే స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి స్టాల్ వద్ద నీరు, ఇసుక, ఆక్సిజన్, వంటివి ఉండాలని తెలిపారు. బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు తప్పసరిగా అనుమతులు పొందాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని సీ.ఐ. జి. బాలకృష్ణ హెచ్చరించారు.

## జ్ఞాన దీపం వెలుగు కోసమే దీపావళి




**అల్లిపురం, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18:**
విశాఖపట్నంలోని డాబా గార్డెన్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో బ్రహ్మకుమారీస్ విశాఖపట్నంలోని అన్ని సేవా కేంద్రాల తరపునుండి దీపావళి పండుగ ఆధ్యాత్మిక రహస్యం తెలియజేస్తూ జర్నలిస్టు సోదరులందరికీ దీపావళి పండుగ యొక్క శుభాకాంక్షలు తెలియజేస్తూ అక్టోబర్ 18 వ తేదీ శనివారం దీపావళి పండుగ యొక్క ఆధ్యాత్మిక రహస్యాన్ని బ్రాకుమారీస్ మీడియా వింగ్ ప్రతినిధి రామేశ్వరీ వివరించారు. ఈ పండగ మీద ప్రజలందరికీ అవగాహన రావాలని కోరారు. సంప్రదాయ బద్దంగా వచ్చే దీపావళి పండగ బాణసంచా కాల్చడం పర్యావరణ పరిరక్షణ హితంగా ఉండాలని సూచించారు. చలికాలంలో క్రిమి కీటకాల నివారణకు దీపావళి చేయడం మొదలయింది అన్నారు. నరకాసురుడు నీ సత్యభామ వధించిన సందర్భంగా దీపావళి జరపడం సంప్రదాయంగా వస్తుంది అని గుర్తు చేశారు. గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధి జే.వీ.రత్నం మాట్లాడుతూ, దేశంలో అనాదిగా చేస్తున్న పండగ దీపావళి అని గుర్తు చేశారు. నెయ్యి, ఆముదం తో చేసిన దీపాలు మాత్రమే వినియోగించాలి అని కోరారు. రోగులు ఉన్న ప్రాంతాల్లో బాణసంచా కాల్చొద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ రాము , పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల రోడ్లను ధ్వంసం చేస్తున్న రైల్వే కాంట్రాక్టు వాహనాలు..

### భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసమైన రోడ్డు..
### రైల్వే వాహనాలు అడ్డుకున్న గ్రామస్తులు..
### రోడ్డు మరమత్తు చేయకపోతే వాహనాలను నిలిపివేస్తాం..
### స్పందించని పంచాయితీ అధికారులు,ప్రజా ప్రతినిధులు..



**అనంతగిరి సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**
రైల్వే డబల్ ట్రాక్ నిర్మాణంలో గిరిజన గ్రామాల వెళ్ళి ఉన్నా రోడ్డులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి.బొర్రా గ్రామ పంచాయితీకి చెందిన గేటువలస,కుంట్యాసిమిడి, డెక్కాపురం,దళపతి వలస, బొడ్డపాడు,కటికి మరియు కరకవలస గ్రామాలకు వెళ్లిన రోడ్డు మార్గం ప్రైవేట్ రైల్వే భారీ వాహనాలు అధిక లోడుతో రోడ్డుపై తరచూ తిరగడం వల్ల గిరిజన గ్రామాలకు వెళ్లిన రోడ్డు పూర్తిక ధ్వంసంమై గుంతలు గుంతలుగా ఏర్పడి రాకపోకలు కొనసాగించడానికి వీలేకుండ పోతుందనీ స్థానికులు తెలుపుతున్నారు.రోడ్డు పై బయటయించి స్థానిక గ్రామస్తులు రైల్వే భారీ వాహనలను నిలిపి వేసి నిరసన చేపట్టారు.స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ ధ్వంసమైన రోడ్ల గుంతలను పూడ్చి వేసి మరమ్మతులు చేపడితే గాని రైల్వే భారీ వాహనాలను రోడ్డుపై,అనుమతించబోమని హెచ్చరించారు. నిత్యవసరలకు ఈ రోడ్డు మార్గంలోనే చిన్న చిన్న వాహనాలలో రాకపోకలు కొనసాగిస్తుంటామని,గిరిజన గ్రామాల ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతున్న గ్రామపంచాయితీ అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని నోరు మెదపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటి కైనా బొర్రా గ్రామ పంచాయితీ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించి ప్రజల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

# విశాఖ.. నీ అడ్డానా? చంద్రబాబు!

## పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే.. ప్రాణ త్యాగాలకైనా సిద్ధం...

## అభివృద్ధికి వైసిపి వ్యతిరేకం కాదు!

## ప్రజలను మోసం చేస్తూ.. విశాఖను నాశనం చేస్తే సహించం

## మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**గదాంబ, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18:**
నేల, నీరు, ప్రకృతిని నాశనం చేసే గూగుల్ డేటా సెంటర్కు ప్రశాంతమైన విశాఖను అప్పనంగా దారాదత్తం చెయ్యడానికి ఈ ప్రాంతం నీ అడ్డానా చంద్రబాబు అంటూ. మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఆసీలమెట్ట కార్యాలయంలో దక్షిణ వైసీపీ శ్రేణులతో వాసుపల్లి గణేష్ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు, నారా లోకేష్ తీరుపై మండిపడ్డారు. ప్రజలు నమ్మి మీకు ఓటు వేసారని, కేవలం ఐదేళ్ల పాలనకు మాత్రమే మీకు ఇచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలను మోసం చేసి ప్రశాంతమైన విశాఖ నగర వనరులను నాశనం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయంటే ప్రాణ త్యాగాలకైనా వెనకాడమని అన్నారు. పశ్చిమ దేశాలు తెలివిగా విసిరి కొట్టిన గూగుల్ ఏఐ డేటా సెంటర్ ను ప్రశాంతమైన విశాఖ నగరానికి తీసుకురావడాన్నీ వ్యతిరేకిస్తున్నామన్నారు. విశాఖ నగరానికి అవసరాలకు సమానమైన రోజుకు 2500 మెగా వాట్స్ విద్యుత్తు అవసరమన్నారు. ఈ డేటా సెంటర్ లో టెక్నికల్ ఎటువంటి సమస్య వచ్చినా ఇతర ప్రాంతాలలో ఉన్న సిబ్బందితో పరిష్కరించుకుంటారు తప్ప, స్థానికంగా ఉద్యోగాలు ఈ సంస్థకు అవసరం లేదన్నారు. 1.8 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని లోకేష్ చెప్పడం పచ్చి అబద్ధమని, దీనిపై శ్వేత పత్రం విడుదల చేయగలరా? అని వాసుపల్లి ప్రశ్నించారు. చంద్రబాబు లోకేష్ మాటలు నమ్మే ప్రసక్తి లేదని, నిజంగా ఉద్యోగాలు ఎంతమందికి ఇస్తారో చిత్తశుద్ధి ఉంటే గూగుల్ ప్రతినిధి సుందరం పిచ్చయ్యతోని ప్రకటించాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. జగన్ హయాంలో 23 వేల ఉద్యోగాల ట్రాన్స్ఫర్టేషన్ ఏమైందని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు అన్నారు. నిజంగా 1.90 లక్షల ఉద్యోగాలు ఇస్తే తాము ప్రాణాలు సైతం అర్పిస్తాం అని స్పష్టం చేశారు. ఎటువంటి ఉద్యోగ కల్పన చేయలేని డేటా సెంటర్ కి 22 వేల కోట్లు సబ్సిడీలను ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. ఐదు టీఎంసీల వాటర్ అంటే 1000 మెట్రిక్ క్యూబిక్ ఫీట్ అంతా ఐదువంతులు నీరు ఈ డేటా సెంటర్కు అవసరమన్నారు. దానిలో 20% వేస్ట్ వాటర్ ను ఎక్కడ వదులుతారని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేసే ఈ సంస్థ వద్దని నిపుణులు మీకు సూచించలేదా చంద్రబాబు అంటూ వాసుపల్లి సూటిగా ప్రశ్నించారు. ఏడాదికి 50 కోట్ల కేజీల కార్బన్డయాక్సైడ్ విడుదల చేస్తాదని, అంటే పదివేల కోట్లు కార్లు వదిలే కార్బన్డయాక్సైడ్ తో సమానం అన్నారు. ఈ పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి 60 లక్షలు చెట్లు ఉండాలన్నారు. నారా లోకేష్ చంద్రబాబు 10 లక్షల కుటుంబాలు కాల్చే కరెంటును ఒక్క డేటా సెంటర్కు రాయితీతో కూడిన విద్యుత్, నో రిజిస్ట్రేషన్ ఫీజు, నో జిఎస్టి.. విశాఖ నేల నీరు అప్పనంగా దారా దత్తం చేస్తావా చంద్రబాబు అంటూ వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎకో సిస్టం. నాశనం చేసే మీ విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజలకు, ఈ ప్రాంతానికి మేలు చేసే అభివృద్ధి చెయ్యాలని వాసుపల్లి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వార్డు అధ్యక్షులు, దక్షిణ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీ....

### ర్యాలీలో పాల్గోన్న ఎంపీపీ శెట్టి నీలవేణి.




**అనంతగిరి సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 19**
అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొని స్థానికులకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందాలంటే కాలుష్యాన్ని నియంత్రించాలని, అదేవిధంగా పారిశుద్ధ్య పరిరక్షణకే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్లాస్టిక్ను నియంత్రించాలని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పార వేయకుండా తడి చెత్త,పొడి చెత్త వేరుగా ఉంచాలని వాటిని సేకరించి పారిశుద్ధ కార్మికుల వారికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, తాసిల్దార్ వీరభద్రా చారి, డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, సిడిపిఓ సుగుణ, సర్పంచులు పెంటమ్మ, రూతు, రాములమ్మ, మధులత, అంగన్ వాడీ కార్యకర్తలు సరస్వతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ డా. సాయి రమేష్ జన్మదిన వేడుకలు



**గోపాల పట్నం, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**
ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. రాచమాళ్ల సాయి రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు విశాఖపట్నంలో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రీజినల్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అనేక మంది ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, మరియు కన్స్యూమర్ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు డా. సాయి రమేష్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజా సేవలో చూపిస్తున్న కృషి, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు. ఈ సందర్భంగా డా. సాయి రమేష్ గారు మాట్లాడుతూ : "ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడం మరియు వాటి కోసం పోరాడటం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది" అని అన్నారు. వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ వైస్ చైర్మన్ రామకృష్ణ, ఏపీ స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ చైర్మన్ సందీప్, శ్రీనివాస్ రాజు, భాస్కర్, హేమంత్, రాజేష్ మరియు పూడి. రమేష్, సత్య, సునీత వర్మ ఇతరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ బంద్

### -కొమిరిశెట్టి సాయిబాబా.




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 సిటిజెన్ టైమ్స్**
ఈరోజు అనగా 18/10/2025 న శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో భాగంగా హెచ్ సీ యు బస్ డిపో నందు తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు మరియు సంఘీభావం తెలపాలని బస్ డిపో కార్మికులను కోరిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులూ మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ లకు చట్టసభలలో మరియు విద్యా, ఉద్యోగాలలో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూన్నాం " అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు, సాగర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ , శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ,చెన్నం రాజు , ఆంజమ్మ ,రాజు ముదిరాజ్ , నాగపురి అశోక్ యాదవ్ ,రమేష్ గౌడ్ ,అజయ్ గౌడ్ ,బాలమణి , మాధవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాణాసంచ దుకాణాల తనిఖీ





**ద్వారకాతిరుమల, సిటిజన్ టైమ్స్, అక్టోబర్,18**
ద్వారకాతిరుమలలో ఏర్పాటు చేస్తున్న పలు బాణాసంచ దుకాణాలను మండల రెవెన్యూ అధికారి సిబ్బందితో కలసి తనికి చేశారు.దుకాణాల యజమానులను హెచ్చరించి తగు సూచనలు చేశారు.ప్రతి ఒక్కరు ఫైర్ సేఫ్టీ అధికారులు ఆదేశించినట్టు ఫైర్ సేఫ్టీ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు ఎస్.ఎఫ్.ఓ.రవికుమార్ సిబ్బంది. మరియు పోలీసు, మండల రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## సివిల్ ఇంజనీర్లు డిజైన్ కోడ్‌లు అనుసరించాలి..

**అమలాపురం.సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**
సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు కాలానికి అనుగుణంగా మారుతున్న డిజైన్ కోడ్ లను అనుసరించాలని సీనియర్ ప్రొఫెసర్, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ ప్రతినిధి డాక్టర్ ఎన్ మాలతి పేర్కొన్నారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ అసోసియేషన్ "ట్రేస్" అధ్వర్యములో అధునాతన ఇంజనీరింగ్ విధానాలపై శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మాలతి "అనుకూలమైన పేవ్‌మెంట్ డిజైన్, ఐ ఆర్ సీ 37-2018 అండ్ మార్గదర్శకాలు " అనే అంశంపై మాట్లాడారు.సివిల్ ఇంజినీరింగ్‌లో వస్తున్న డిజైన్ కోడ్‌లను ఫాలో అవ్వడం ద్వారా నాణ్యమైన రోడ్లు వేయవచ్చునన్నారు.ప్రిన్సిపాల్ డా.జె.వి.జి.రామారావు మాట్లాడుతూ మారుతున్న సాఫ్ట్ వేర్‌లపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునన్నారు. బి.వి.సి.చైర్మన్ బోనం కృష్ణ సతీష్ విద్యార్థుల యొక్క నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి బీవీసీ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. సివిల్ అధిపతి డాక్టర్ ఎంసిఎస్ మదన్ మాట్లాడుతూ స్టూడెంట్స్ సివిల్ ఇంజినీరింగ్ లో వస్తున్న మార్పులను వివరించారు.



## జి.ఎస్.టి 2.0 సంస్కరణలపై భారీ ర్యాలీ

### (మోటార్ వెహికల్ శాఖ)

**పీలేరు ఇంచార్జి అక్టోబర్ 18.సిటిజెన్ టైమ్స్.**
జి.ఎస్.టి 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మోటార్ వెహికల్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పీలేరు లో ఘనంగా ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీకి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి.విజయ్ కుమారి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై కోటపల్లి క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. ఇందులో డీలర్లు, వ్యాపారులు, యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారికి ఉత్సాహపరచడం కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి హెల్మెట్లను బహుకరించారు. ఈ సందర్భంగా టి. విజయ్ కుమారి మాట్లాడుతూ "జి.ఎస్.టి 2.0 అనేది భారతదేశపు వస్తు మరియు సేవల పన్ను వ్యవస్థలో కీలకమైన సంస్కరణల శ్రేణి. ఈ సంస్కరణలు 56వ జి.ఎస్.టి కౌన్సిల్ సమావేశం అనంతరం సెప్టెంబర్ 2025లో అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు పన్ను నిర్మాణాన్ని సులభతరం చేయడం, అనేక అవసరమైన మరియు అధిక వినియోగ ఉత్పత్తులపై




పన్ను రేట్లను తగ్గించడం, అలాగే సాంకేతికత ఆధారిత అనుసరణా వ్యవస్థలను ప్రవేశపెట్టడం వంటి లక్ష్యాలతో రూపొందించబడ్డాయి. ఇది పేద ప్రజలకు వరం లాంటిది, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి అధికారి శివయ్య, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు, డీలర్లు, యువతీ యువకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీసీ జాక్, కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో బీసీ బంద్ విజయవంతం..

### -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 సిటిజెన్ టైమ్స్ ( శ్రీకాంత్ )**
బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజు హుడా కేఫ్ గంగారాం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేటర్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్ , పూజిత గౌడ్ పాల్గొన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ "బీసీలు ఈ దేశ సామాజిక,ఆర్థిక బలానికి వెన్నెముక అని,వారిని సమాన హక్కులు,అవకాశాలు కల్పించకపోతే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం కాదు అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని" అన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యా రంగంలో బీసీలకు సముచిత భాగస్వామ్యం ఇవ్వాలని,బీసీ రిజర్వేషన్ల పెంపు,వర్గీకరణ (వర్గీకరణ) అమలు చేసి రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లతో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు శ్రీ నల్ల సంజీవ రెడ్డి ,బిసి సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్,రాష్ట్ర సాగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్ , అనిల్ కుమార్ యాదవ్, మహిపాల్ యాదవ్, లక్ష్మీనారాయణ గౌడ్, మైనారిటీ చైర్మన్ అజీమ్, డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి, మారెళ్ల శ్రీనివాస్, గిరి బాబు, ఆలీ, జహంగీర్, నగేష్ నాయక్, వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు, కరుణాకర్ గౌడ్, పట్వారీ శశిధర్, యలమంచి ఉదయ్ కిరణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, సౌందర్య రాజన్, శేఖర్ ముదిరాజ్, రవి కుమార్, దయాకర్ యాదవ్, హరికృష్ణ, రామకృష్ణ, ప్రసాద్, సురేష్ గౌడ్, గఫూర్, డీసీసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అభిషేక్ గౌడ్, బేరీ రామ్ చందర్ యాదవ్, సాజిద్, ఇస్మాయిల్, నవాజ్, జావేద్, గంగల గణేష్ నాయక్, కృష్ణ గౌడ్, సంగారెడ్డి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, తిరుపతి, కావూరి ప్రసాద్, లక్ష్మీనారాయణ, మోహన్ రెడ్డి, ఒబీసీ హరి కిషన్, అయాజ్ ఖాన్, ప్రభాకర్, మల్లేష్, విఘ్నేశ్వర్ రెడ్డి, ధర్మ రెడ్డి, కవిరాజ్, శివ, నర్సింగ్ రావు, నర్సింహ గౌడ్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి,శ్రీదేవి,డిసిసి ఉపాధ్యక్షురాలు కల్పన ఏకాంత్ గౌడ్,మహిళా నాయకులు భాష్పక నాగమణి,లక్ష్మీ,అనిత,శశిరేఖ,శ్రీజ రెడ్డి,జయ,సావిత్రి,పద్మిని,బీసీ సంఘం నాయకులు,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,లేబర్ సెల్ నాయకులు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పని ట్రాఫిక్ కష్టాలు..



**ద్వారకాతిరుమల,సిటిజన్ టైమ్స్, అక్టోబర్,18**

ప్రముఖపుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్నవెంకన్న ఆలయానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు శనివారం వచ్చిందంటే స్థానిక గుడిసెంటర్ లో స్థానికులకు ,భక్తులకు ఇబ్బంది తప్పని సరి,నిత్యం రద్దీగా ఉండే సెంటర్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోకపోవటం గమనార్హం. శని ఆదివారాలు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని బారి వాహనాలు వేరే మార్గంలో మళ్ళించాలని స్థానికులు భక్తులు వాపోతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ముదునూరి మురళీ కృష్ణంరాజు






**ప్రత్తిపాడు,సిటిజన్ టైమ్స్.ది అక్టోబర్18**

ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంట్ పరిశీలికుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు పలు కుటుంబాలను పరామర్శించారు.జగ్గంపేట మండలం రామవరంలో ఇటీవల అడబాల మునలయ్య (చంటి) మృతి చెందడంతో వారి కుమారుడు అడబాల వెంకటేశ్వరరావుని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో సీనియర్ నాయకుడు సింగిలిదేవి అప్పారావు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుమారుడు రాంబాబుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,ఎంపీటీసీ సీంద్రిపు భాస్కర్,జువ్వల దొరబాబు,కోలా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకూడదు అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం.



**అరకు, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 18:**

అల్లూరిసీతరామరాజు జిల్లా, అరకువేల్లి మండలం, మాదల పంచాయతీ, నందివలస గ్రామం లో సభ అనేది ఏర్పాటు చేసారు. ఆ మాదల పంచాయతీ వైస్సార్సీపీ పార్టీ పెద్దలు, పంచాయతీ పెద్దలు, నివాసులు, మహిళలు సభలో హాజరయ్యారు. సభను ఉద్దేశించి వైస్సార్సీపీ పార్టీ మండల నాయకులు అందరు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ జరిగితే పేద పిల్లలు, పేద ప్రజలు నష్ట పోతారు అని గ్రామస్తులుతో చెప్పారు. అనంతరం అరకు నియోజకవర్గ శాసన సభ్యులు రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ సుమారు 17 ఉన్నాయి ఈ మెడికల్ కాలేజీ లు గనుక ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుంది, ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయి, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాల్టీ సేవలు దూరమవుతాయి, ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుంది. లక్ష కోట్లు విలువచేసే ప్రజల ఆస్తులు ప్రైవేట్ పరం అవుతాయి, ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలను దోచుకొనే అవకాశం ఏర్పడుతుంది. ప్రజా నిధులుతో నిర్మించిన సంస్థలకు అప్పగించడం, రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కు పై జరుగుతున్న దాడిగా మేం భావిస్తునాం అని అరకు శాసన సభ్యులు రేగం. మత్స్యలింగం తెలియపర్చారు. గ్రామస్తులు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ జరగ కూడదు అని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం లో అరకు శాసన సభ్యులు రేగం. మత్స్యలింగం తో పాటు వైస్సార్సీపీ పార్టీ మండల నాయకులు జడ్పి టీసీ రోషిణి, చిన్నారావు,శెట్టి అప్పాలు, అశోక్, ఎంపీటీసీ రాముచందర్, మాదల పంచాయతీ మాజీ సర్పంచ్ కొర్ర సన్యాసి, గురుమూర్తి, వంతల చిన్నయ్య, కిల్లో సింహాచలం, వైస్సార్సీపీ పార్టీ మండల పెద్దలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిఫిన్ తిని ఫుడ్ పాయిజన్ కి గురి

## వైద్య ఆరోగ్యశాఖ అధికారి దొర

## బాధితులను పరామర్శించిన పి గన్నవరం ఎమ్మెల్యే

**అంబాజీపేట సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మాచవరం -4 సచివాలయం నందు ఈ నెల 15వ తేదీ పట్టాభి రామయ్య టిఫిన్ సెంటర్ నందు మాచవరం బెల్లం కంపెనీ లో పనిచేస్తున్న వర్కర్స్ కోసం అల్పాహా రంగా 18 టిఫిన్ పొట్లాలు 2 గారి, 2 ఇడ్లీ పట్టుకుని ఆరగించగా ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థకు గురయ్యారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు. అదే విధంగా అదే హోటల్ నుండి తాపీ పని చేస్తున్న వారు కూడా 8 టిఫిన్ పొట్లాలు పట్టుకుని వెళ్ళి యున్నారన్నారు. బెల్లం కంపెనీ లో పనిచే స్తున్న 13 మంది లో అదే రోజు 8 మంది ఈనెల 15వ తేదీ రాత్రి నుండి కడుపు నొప్పి తో బాధపడుతూ జిగురుగా, లూజుగా ,వీరేచనం అయ్యి వాంతులు అవ్వడం జరిగినదన్నారు.తరువాత 16 వ తేదీన స్థానికంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యులకు చూపించుకుని ఇంటి దగ్గరే చికిత్సలు పొందారన్నారన్నారు. ఇంకా విరేచనాలు తగ్గక పోవడం తో ఈనెల 17 న ఏఎన్ఎం, ఎంపీహెచ్ ఏ యం ఆశా సర్వెలెన్స్ లో విషయం తెలిసి అక్కడ ఉన్న బెల్లం కంపెనీ యజమాని ఆటో లో మెడ్ యునైటెడ్ హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళి చేర్పించడం జరిగిందన్నారు. తదుపరి రెండు కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగ ఒకరు అడ్మిట్ అయ్యి, ఒకరు అవుట్ పేషంట్ ట్యాబ్లేట్స్ తీసుకుని వెళ్ళి పోయారన్నారు ఆ తరు వాత తాపీ పని వారు, ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో డీఛార్జ్ అయిన వారు కూడా మళ్ళీ మెడ్ యునైటెడ్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగినదన్నారు .ఈ విషయాన్ని సంబంధిత వైద్యులు తమ దృష్టికి తీసుకురాగా, ఫాలో అప్ రిపోర్ట్ ఫోన్ ద్వారా తెలియ జేయడం జరిగినదన్నారు. ఈనెల 18 వ తేదీ ఉదయం మళ్ళీ మాచవరం విల్లేజ్ లో సర్వేల్లన్స్ చేయుంచగా మరి కొందరు అమలాపురం హాస్పిటల్ లో వైద్యం నిమిత్తం చేరారని అయ్యారని తెలియవచ్చినదన్నారు. పంచాయతీ వారి ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు , ఆరోగ్య సిబ్బంది నుండి డోర్ టూ డోర్ మోటివేషన్



కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం అందరూ కోరుకుంటున్నారని ప్రమాదం ఏమీ లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు. ఈ సందర్భంగా పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ,కూటమి నాయకులు బాధితులను పరామర్శించి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

## పి హెచ్ డి డాక్టరేట్ పొందిన రవి నాయక్

### అభినందించిన మాజీ ఎమెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ అక్టోబర్ 18**

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సల్కర్ పేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ దేగావత్ రవి నాయక్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి . జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు . నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని సల్కర్ పేట గ్రామ పంచాయతీలోని చంద్రమ్మ తండాకు చెందిన డాక్టర్ దేగావత్ రవికుమార్ తండ్రి రెడ్యా నాయక్ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భూమికి గౌరవమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కామర్స్ విభాగంలో పీ హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ఈరోజు నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి గారు డాక్టర్ రవి నాయక్ గారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి పి హెచ్ డి పూర్తి చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందడం నాగర్ కర్నూల్ జిల్లాకు ముఖ్యంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి గర్వకారణం అని అన్నారు,బీఆర్ఎస్ పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేస్తూ,సల్కర్ పేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ గా ప్రజా సేవ చేస్తూ,ఇటీవల గ్రూప్ 3 ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషమని ఇంకా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోని తన తల్లిదండ్రులకు,నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర అవగాహన ర్యాలీ



**చింతూరు సిటిజన్ టైమ్స్ అక్టోబర్18:**

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలంలో, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా పరిసరాల పరిశు భ్రత,పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ అవగాహన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె రత్న మాణిక్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటడంతోపాటు కార్బన్ మోనాక్సైడ్ ను విడుదల చేసే మోటార్ వాహనాలను సాధ్యమైనంతవరకు నియంత్రించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్,జి. వెంకటరావు, బి. శ్రీనివాసరావు, పి. మోనిక, కె. లక్ష్మి ప్రసన్నకుమారి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 'నీవే నా తొలి ప్రేమ' తెలుగు ఆల్బమ్ సాంగ్స్ లాంచ్..

**సిటిజన్ టైమ్స్ హైదరాబాద్, అక్టోబర్18**

ప్రేమ, విరహం వంటి సున్నితమైన అంశాలతో యువతరాన్ని లక్ష్యంగా చేసుకొని రూపొందించిన అద్భుతమైన ప్రైవేట్ మ్యూజికల్ ఆల్బమ్ తెలుగు వెర్షన్ "నీవే నా తొలి ప్రేమ" ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 'లవ్ అండ్ బ్రేకప్' అనే థీమ్‌తో, హృదయాన్ని హత్తుకునేలా ఈ ఆల్బమ్ రూపొందించిన ఈ థీమ్ సాంగ్స్ ను ప్రముఖ డైరెక్టర్, తెలుగుసినిమా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ తోపాటు ప్రముఖ సినీ సంగీత దర్శకులు భోలే షావాలి వేర్వేరుగా ఆవిష్కరించారు. ప్రముఖ డైరెక్టర్, తెలుగుసినిమా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ.."వెన్ ల్యాక్స్ టీమ్ అంతా చాలాబాగా వర్క్ చేసింది. పెద్ద సినిమాల్లో పాటల్లా ఎంతో క్వాలిటీతో చేశారు. ముఖ్యంగా ఈ పాటలు యువతతోపాటు అన్ని వయసులవారిని ఆకట్టుకునేలా ఉన్నాయి" అని అన్నారు. ఈ సందర్భంగా సంగీత దర్శకులు భోలే షావాలి మాట్లాడుతూ, "యూత్‌కు కనెక్ట్ అయ్యే మంచి మ్యూజిక్, ఎమోషనల్ కంటెంట్‌తో ఈ ఆల్బమ్ రూపొందించడం చాలా సంతోషకరం. ఈ పాటల్లో మాంచి లవ్ స్టోరీ ఫీల్ ఉంది. "వెన్ ల్యాక్స్ ప్రొడక్షన్స్" అండ్ వెన్ ల్యాక్స్ మ్యూజిక్స్ పతాకంపై నిర్మించిన ఈ పాటలు కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తాయి. యువ ప్రతిభను ప్రోత్సహించిన నిర్మాతలకు, దర్శకుడికి నా అభినందనలు," అని భోలే షావాలి అన్నారు. ఈ ఆల్బమ్‌లో యంగ్ టాలెంటెడ్ ఆర్టిస్టులు హరీష్ దాచేపల్లి, సాయి నీరజ ప్రధాన పాత్రల్లో నటించారు. జగదీష్ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా లవర్ పాత్రలో హరీష్ దాచేపల్లి నటన, భావోద్వేగాలను పలికించిన తీరు ఎంతో సహజంగా, హృదయానికి హత్తుకునేలా ఉందని యూనిట్ సభ్యులు తెలిపారు.




**సాంకేతిక వర్గం..** :ఈ ఆల్బమ్‌కు ప్రముఖ సినీ దర్శకుడు తాజుద్దీన్ దర్శకత్వం వహించడంతో పాటు, పాటలకు అద్భుతమైన సాహిత్యాన్ని కూడా అందించారు. సమర సింహ అందించిన సినిమాటోగ్రఫీ ఈ పాటల విజువల్స్‌ను మరింత గ్రాండ్‌గా, ఎక్సలెంట్‌గా తీర్చిదిద్దింది. ఎడిటింగ్, డీఐ బాధ్యతలను జగదీష్ కుమార్ నిర్వహించగా, ప్రశాంత్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. అలాగే, నరేష్, సందీప్ వంటి సాంకేతిక నిపుణుల కృషి ఈ ఆల్బమ్‌కు అదనపు ఆకర్షణగా నిలిచింది. మొత్తం మీద, వెన్ ల్యాక్స్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ "నీవే నా తొలి ప్రేమ" మ్యూజికల్ ఆల్బమ్ నేటి తరం యువ ప్రేక్షకులను, ముఖ్యంగా ప్రేమ విఫలమైన వారిని, తమ కథగా భావించేలా చేస్తుందని, తద్వారా ఈ పాట పెద్ద విజయం సాధిస్తుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ పాటలు అన్ని డిజిటల్ మ్యూజిక్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులోకి రానున్నాయని వెన్ ల్యాక్స్ ప్రొడక్షన్స్ అధినేత దాచేపల్లి హరీష్ వెల్లడించారు. ఈ లవ్ అండ్ బ్రేకప్ థీమ్ ఆల్బమ్ సాంగ్స్ రీల్స్ చేసేందుకు వీలుగా ఉంటాయని, అందుకోసం సెర్చ్ ఆప్షన్ ద్వారా ఈ సాంగ్స్ ను పొందడానికి 'నీవే నా తొలి ప్రేమ' అని సెర్చ్ చేయాలని తెలిపారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

### - మంత్రి జూపల్లి కృష్ణారావు





**సిటిజెన్ టైమ్స్ నాగర్ కర్నూల్ అక్టోబర్ 18**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో నేడు జరిగిన బంద్ సందర్భంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి సంఘాల జెఎసి ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు ,కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ధర్నా నిర్వహించారు.

## శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు




**అల్లవరం. సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అల్లవరం హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తీర్ణులైన బాలికలకు ఎమ్మెల్యే బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొని గర్భిణీలను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, దాట్ల గోపిరాజు,గుబ్బల ప్రసాద్, పచ్చిమాల ఏడుకొండలు, ఇసకోను సాంబ, కంకిపాటి గోపి, కంకిపాటి వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పనికి బైక్ వద్దు-చిన్న చిన్న పనులకు సైకిల్ ముద్దు

### సర్పంచ్ గుండుమోగుల వెంకటేశ్వరరావు



**అయినవిల్లి. సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

అయినవిల్లి మండలం నల్లచెరువు గ్రామంలో స్థానిక సర్పంచ్ గుండుమోగుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పనికి బైకు వద్దు అని , చిన్న చిన్న పనులకు సైకిల్ ముద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అనురాధకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చెల్లుబోయిన



**అల్లవరం సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

అల్లవరం మండలం మొగళ్ళమురు ఆమె నివాసంలో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతా అనురాధ కి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముమ్మిడివరం మండపేట పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను , సంసాని నాని , మట్టపర్తి నాగేంద్ర , చిట్టూరి పెదబాబు , వాసర్ల సుబ్బారావు ,సాధనాల శ్రీను, ఇళ్ళ శేషారావు, కేత భానుతేజ , దొంగ చిన్న , కల్వకొలను ఉమా , ముసిని రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి యువజన విభాగం కార్యదర్శిగా గుమ్మల సురేష్



**అమలాపురం. సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

వైసిపి పార్టీ కోనసీమ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా అమలాపురం కొంకాపల్లి కి చెందిన గుమ్మల్ల సురేష్ ను నియమించారు. ఈ సందర్భంగా అమలాపురం మాజీ మంత్రి పిన్నే విశ్వరూప్, వైయస్సార్సీపి కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిసి లకు 42% రిజర్వేషన్‌కు మద్దతుగా నిర్వహించిన బంద్‌లో మారబోయిన రవి యాదవ్.

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 సిటిజెన్ టైమ్స్**

ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గుల్మొహర్ పార్క్ సిగ్నల్ మరియు మసీద్‌బండ్ సర్కిల్ వద్ద బీసీ రిజర్వేషన్‌కు సమర్ధనగా నిర్వహించిన బంద్‌కు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ భారీ హాజరుతో మద్దతు ప్రకటించి పాల్గొనారు. బంద్ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు సహా పాల్గొన్నారు. రవి యాదవ్ మాట్లాడుతూ : " బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారు. బీసీ సముదాయానికి న్యాయమైన రిజర్వేషన్ కల్పించబడాలి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయి. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారు. బీసీల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం వారి పక్కనే నిలబడుతుంది. న్యాయం జరిగే వరకు మేము సాగించే సంఘటిత కృషిని ఆగనివ్వం." కార్యక్రమం ద్వారా బీసీ సముదాయానికి సంబంధించిన న్యాయ సమస్యలకు ప్రజా మద్దతు లభించడం, స్థానిక నేతల మధ్య ఐక్యత పెరగడం స్పష్టం అయింది. స్థానిక నాయకత్వం ఈ నిరసన చర్య ద్వారా ప్రభుత్వానికి బీసీ సమస్యపై తక్షణ చర్యలు చేపట్టాలనే సంకేతాన్ని పంపింది. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, వెంకటరెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, అనిల్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శంకర్, రాంబాబు, శ్రీశైలం యాదవ్, జంగయ్య, కె రాజు చారి,





రమేష్, అనిల్ యాదవ్, సతీష్ గౌడ్, మున్నా, శివాజీ, వెంకట్, కృష్ణ, అల్లం, నర్సింహా, బాలరాజ్, రజాక్, రామ దేవి, స్వరూప, పద్మ, దివ్య, నాగమణి, మాలతి తదితరులు;పాల్గొన్నారు.

# 21న బంగాళాఖాతంలో తీవ్ర వాతావరణ పరిస్థితి ఏర్పడే అవకాశం

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**పురం .సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం అక్టోబర్ 21 మధ్యాహ్నం నుండి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దు అని అన్నారు.సముద్రంలో ఉన్నవారు 21వ తేదీ లోపు తీరానికి రావాలని సూచించారు.వాతావరణ మార్పులు గమనించి జాగ్రత్తలు పాటించాలి అని అన్నారు..అత్యవసర పరిస్థితుల్లో మత్స్యశాఖ లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.



# "గ్రీన్ క్రాకర్స్ ని వాడండి"

## "పర్యావరణాన్ని పరిరక్షించండి"



**కావలి, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

గ్రీన్ క్రాకర్స్ ని వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి పరిరక్షించాలని పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను 'ఆనందంగా-ఆరోగ్యంగా' జరుపుకోవడంతోపాటు, పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యము మరియు పర్యావరణము రెండింటికి హానికరము అన్నారు. టపాకాయలు నుండి వెలువడే నైట్రోజన్ అక్సైడ్లు, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరితిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తాయని తెలియజేశారు. కావున 'మన ఆరోగ్యము- మన పర్యా పర్యావరణము' మన చేతుల్లో ఉందని, వాటిని రక్షించుకోవడానికి తక్కువ హాని కలిగించే గ్రీన్ క్రాకర్స్ ను వాడవలసినదిగా తెలియజేశారు. గ్రీన్ క్రాకర్స్ లో కాలుష్యకారకాలు 30% తక్కువని, గ్రీన్ క్రాకర్స్ ను గుర్తించడానికి ప్యాకెట్ మీద "గ్రీన్ ఫైర్ వర్క్స్" (నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ) అని రాసి ఉంటుందని, అదేవిధంగా రసాయనాల వివరాలు ఉంటాయని తెలియజేశారు. ప్లాస్టిక్ దీపాలకు బదులుగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పర్యావరణాన్ని కాపాడాలి అని కోరారు.

## కళ్యాణ రేవులో గల్లంతైన యునుస్ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పలమనేరు, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

రీల్స్ కోసం యువత తమ ప్రాణాలను పణంగా పెట్టొద్దని పలమనేరు శాసనసభ్యుల అమరనాథ్ రెడ్డి సూచించారు.కళ్యాణ రేవులో గల్లంతయిన యువకుడు యూనుస్ కుటుంబీకులను స్థానిక టిడిపి నేతలతో కలిసి శనివారం ఆయన పరామర్శించారు.గత మూడు రోజులుగా యూనుస్ ఆచూకీ లభించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చాలా దురదృష్టకరమైన మరియు ఎంతో బాధాకరమైన సంఘటనని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తామంతా అండగా ఉన్నామని భరోసా కల్పించారు.అదేవిధంగా గల్లంతైన యువకుని గాలింపు చర్యలపై పోలీస్ మరియు ఫైర్ అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజలు మరియు యువత ప్రమాదకర ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించే సాహసాలు చేయొద్దన్నారు. సెల్ఫీలు,స్టంట్స్ కోసం ప్రాణాల మీదకి తెచ్చుకొని కన్నవారికి కడుపుకోత మిగిల్చవద్దని యువతకు హితవు పలికారు. ప్రస్తుతం కురుస్తున్న



వర్షాలతో జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.ఈ పరామర్శ కార్యక్రమంలో నాయకులు ఆర్వీ బాలాజీ,సుబ్రహ్మణ్యం గౌడ్,గిరిబాబు, నాగరాజు, ఖాజాపీర్, బిఆర్ సి కుమార్, శ్రీధర్,సుధాకర్,చిన్నీ, జిలాని,సాధిక్,నదీం తదితరులున్నారు.

## స్వచ్ఛ వాయువులే - ఆరోగ్యాన్ని సంరక్షించే కవచాలు



**అద్దంకి, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

స్వచ్ఛ వాయువులే - ఆరోగ్యాన్ని సంరక్షించే కవచాలు అని సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానందం అన్నారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలోని సచివాలయం మరియు రైతు సేవా కేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కలు నాటారు . ఈ సందర్భంగా నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు మాట్లాడుతూ పరిశుభ్రతా సూత్రాలను పాటించేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని,దానిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని సూచించారు. పచ్చని చెట్లే స్వచ్ఛ వాయువులను అందిస్తాయని, తద్వారా వ్యాధుల బారినపడే పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుందన్నారు.

### "స్వర్ణ ఆంధ్రా- స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం లో భాగంగా కూనవరం మండలం అన్ని గ్రామ పంచాయతీల్లో ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగింది.




**కూనవరం సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 17**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడో శనివారము నిర్వహించే స్వర్ణ ఆంధ్రా- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా కూనవరం మండలం అన్ని గ్రామ పంచాయతీల్లో ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఎంపీడీవో సారు జగన్నాథ రావు గారు ముఖ్యఅతిథిగా వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణం లో పాల్గొనడం జరిగింది. ఈనెల థీమ్ "స్వచ్ఛమైన గాలి". దీనిమీద విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది మరియు వాయు కాలుష్యం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ర్యాలీ మరియు స్వచ్ఛత ప్రతిజ్ఞ మరియు వాయు కాలుష్యం నివారణ లో భాగంగా పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు గారు, ఉపాధ్యాయులు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## రోడ్లు ను సుందరంగా వేసిన తర్వాత పాడు చేస్తున్న భవన నిర్మాదారులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 సిటిజెన్ టైమ్స్**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బాపు నగర్ లో 20 రోజుల క్రితమే వేసిన రోడ్ల ను ఇష్టను సారంగా భవనాలు నిర్మిస్తున్న యజమానులు రోడ్డుపై, కంకర, ఇసుక వేసి భ్రష్టు పట్టిస్తున్నారని ఇక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సమయంలో పాఠశాలకి కళాశాలకి ఉద్యోగాలకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాళ్ల బాధ ను వ్యక్తం చేశారు. బాపునగర్ లో ఉన్న నాయకులు, వార్డ్ మెంబర్లు కొద్దిగా దీన్ని గమనించి మరి ఎక్కడ ఎటువంటి పనులు చేయకుండా ఆపుతారని మనవి చేసుకుంటున్నాము. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు దృష్టి పెట్టి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు కోరుచున్నారు.

## ఆరోగ్యానికి స్వచ్ఛమైన గాలి అవసరం డాక్టర్ సౌమ్య మైకేల్



**ప్రత్తిపాడు. సిటిజన్ టైమ్స్ అక్టోబర్18**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఈ రోజు కమ్యూనిటీ వెల్త్ సెంటర్ ప్రత్తిపాడు,నందు. డా సౌమ్య మైఖేల్ ఆధ్యర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని తమ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ మన పరిసరాలు పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయించాలని, శ్రమదానం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని. డాక్టర్ సౌమ్య మైకేల్ తెలియజేసారు. అంతేకాకుండా వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కోరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుకోవాలని ఎక్కువగా మొక్కలు నాటాలని సోలార్ పవర్ విద్యుత్ను వినియోగించుకోవాలని సౌమ్యమైకల్ తెలియుజేసినారు. ప్రతిజ్ఞ ఆనంతరం డాక్టర్ సౌమ్య మైఖేల్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, మిగతా వైద్య సిబ్బంది మరియు శానిటైజర్ వర్కర్స్ కలసి శ్రమదానం చేసి మొక్కలు నాటి స్వచ్ఛత ఆంధ్రలో పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్

## నరసరావుపేటలో అవగాహనా ర్యాలీ -టౌన్ హాల్లో స్టాల్స్ ఏర్పాటు

## సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**నరసరావుపేట, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్ వద్ద ద్విచక్ర వాహనాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీస్ విభాగం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాల యజమానులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీని ప్రారంభించారు. టౌన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన రహదారుల గుండా సాగి, జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై అవగాహన కల్పించే స్లోగన్లు, ప్లకార్డులతో జనాలను ఆకట్టుకుంది. విద్యార్థుల ర్యాలీలో స్కూల్, కాలేజీ విద్యార్థులు పాల్గొని, జీఎస్టీ 2.0 ద్వారా వచ్చే ఆదాయాల గురించి చర్చించారు. ఆటోలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సాగాయి. స్టాల్స్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గుదలతో వచ్చే ప్రయోజనాలను వివరించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రజలు స్టాల్స్‌ను సందర్శించి, జీఎస్టీ సంస్కరణల గురించి అధికారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జీఎస్టీ 2.0 పట్ల అవగాహన పెంచడమే లక్ష్యమని ఆర్గనైజర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశంలోని సామాన్యుడికి భారీ ఉపశమనం కలిగిస్తున్నాయి. సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి వచ్చిన ఈ సంస్కరణలతో జీఎస్టీ స్లాబ్‌లు 5% మరియు 18%కు సరళీకరించబడ్డాయి. గతంలో 12% మరియు 28% స్లాబ్‌లు తొలగించడంతో వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ సంస్కరణల ద్వారా సంవత్సరానికి రూ. 8,000 కోట్లు ప్రజలు ఆదా చేసుకోనున్నారు అని అన్నారు. ద్విచక్ర వాహనాలపై (350 సీసీ వరకు) జీఎస్టీ 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 1 లక్షల ధర ఉన్న బైకుపై రూ. 10,000 వరకు ఆదా అవుతుంది. చిన్న కార్లపై కూడా 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 10 లక్షల ధర ఉన్న కారుపై రూ.1,00,000 పైగా లాభం చేకూరుతుంది అని అయన వివరించారు. ట్రాక్టర్లు మరియు వాటి భాగాలపై జీఎస్టీ తగ్గుదలతో రైతులకు భారీ ప్రయోజనం. గతంలో 12-28% మధ్య ఉన్న రేట్లు ఇప్పుడు 18%కు సరళీకరించబడ్డాయి, దీంతో రూ. 2 లక్షల ట్రాక్టరుపై రూ. 20,000 వరకు ఆదా అవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు లాంటి టీవీలు, రిఫ్రిజిరేటర్లపై 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 50,000 ధర ఉన్న టీవీపై రూ. 5,000 పైగా లాభం వస్తుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ క్యాంపెయిన్ ద్వారా ప్రజలు ఈ ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ అవగాహన కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో విస్తరిస్తోంది అని అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధికారులు భాధ్యతగా ఉండాలి.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**గుంటూరు, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధికారులు భాధ్యతగా కేటాయించిన విధులు నిర్వహించాలని, సచివాలయాల కార్యదర్శులు మరింత చొరవ కల్గి ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ గుండారావుపేటలో పారిశుధ్య పనులు, చెక్కల బజార్ లోఆక్రమణలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన పారిశుద్యం అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, గుండారావుపేట, జీటి రోడ్లో డ్రైన్ల అపరిశుభ్రంపై స్థానిక ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వలను మధ్యాహ్నం సమయంలో శుభ్రం చేయాలని, కాల్వల్లో టీ కప్పులు లేదా వ్యర్థాలు వేసే షాప్ లను సీజ్ చేసి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే ప్రజారోగ్య కార్మికులకే చెత్త ఇవ్వాలి తప్ప రోడ్ల మీద, కాల్వల్లో వేయవద్దని తెలిపారు. డ్రైన్, రోడ్ ని ఆక్రమణ చేసిన చెక్కల బజార్ లో ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీటీ రోడ్లో ఆక్రమణల తొలగింపు అనంతరం నూరుశాతం పూడిక తీయించాలని ఇంజినీరింగ్ అధికారులను, ఆక్రమణలు పునరావృతం కాకుండా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాది - ఎమ్మెల్యే గళ్ళా మాధవి..







**గుంటూరు, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

పచ్చని పరిసరాలే ప్రజల ప్రగతికి పునాదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడాలను జనావాసాల మధ్య తగలబెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలెక్టర్ ను కోరారు. శనివారం గుంటూరులో జరిగిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన పరిసరాలు, పచ్చని వాతావరణం, పరిశుభ్రమైన గాలి ః ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, "క్లీన్ ఎయిర్ - గ్రీన్ ఎయిర్" అనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మొక్కల నాటడం వంటి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కలెక్టరేట్ నుండి వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ర్యాలీ నిర్వహించి, ఆ ప్రాంతంలో మొక్కలు నాటామన్నారు. మన పరిసరాల్లోని 40-50 సంవత్సరాల వయసు ఉన్న చెట్లను శాశ్వతంగా తొలగించకుండా, ఆ చెట్టును రీలోకేట్ చేసే విధానాన్ని అమలు చేయాలని కమిషనర్ ను కోరుతున్నానన్నారు. ఎందుకంటే ఒక చెట్టు పెరగడానికి దశాబ్దాల సమయం పడుతుంది. ఆ చెట్టు మనకు అందించే ఆక్సిజన్, నీడ, తేమలను మనం మళ్లీ తక్షణం పొందలేం. కాబట్టి పాత చెట్లను కాపాడటం మనందరి ధర్మం" అని వివరించారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పచ్చని నియోజకవర్గంగా మార్చే లక్ష్యంతో పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా మిర్చి యార్డు సమీపంలో మిర్చి తొడియాలను రోడ్డుపై వేసి దహనం చేయడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతోందని, దీని వల్ల చుట్టుపక్కల ప్రజలు గొంతులో మంట, శ్వాస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. స్వచ్ఛ గుంటూరు - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, పచ్చదనం%--%పరిశుభ్రతతో కూడిన గుంటూరు వైపు అందరం కలిసి ముందుకు సాగుదాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ రాయితీలు... ప్రోత్సాహకాలతో నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి : మాజీ మంత్రి ప్రత్తిపాటి

**ఉత్తమ పనితీరు.. నైపుణ్యంతో నేత కార్మికులు..**

**లకలూరిపేట చేనేతకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి.**

**ఒక్కొక్కరికీ రూ.60వేల చొప్పున 37మంది చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి, కూటమి నేతలు**

**చిలకలూరిపేట, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

చిలకలూరిపేట : ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్ని కూటమినాయకులతో కలిసి కార్మికులకు అందచేసిన ప్రత్తిపాటి..అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు.



కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధికారులు భాధ్యతగా ఉండాలి.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**గుంటూరు, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధికారులు భాధ్యతగా కేటాయించిన విధులు నిర్వహించాలని, సచివాలయాల కార్యదర్శులు మరింత చొరవ కల్గి ఉండాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ గుండారావుపేటలో పారిశుధ్య పనులు, చెక్కల బజార్ లోఆక్రమణలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన పారిశుద్యం అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, గుండారావుపేట, జీటి రోడ్లో డ్రైన్ల అపరిశుభ్రంపై స్థానిక ప్రజారోగ్య అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వలను మధ్యాహ్నం సమయంలో శుభ్రం చేయాలని, కాల్వల్లో టీ కప్పులు లేదా వ్యర్థాలు వేసే షాప్ లను సీజ్ చేసి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే ప్రజారోగ్య కార్మికులకే చెత్త ఇవ్వాలి తప్ప రోడ్ల మీద, కాల్వల్లో వేయవద్దని తెలిపారు. డ్రైన్, రోడ్ ని ఆక్రమణ చేసిన చెక్కల బజార్ లో ఆక్రమణలను తక్షణం తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీటీ రోడ్లో ఆక్రమణల తొలగింపు అనంతరం నూరుశాతం పూడిక తీయించాలని ఇంజినీరింగ్ అధికారులను, ఆక్రమణలు పునరావృతం కాకుండా పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ప్రతిభావంతులకు సన్మానం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**







**నరసరావుపేట, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మెగా డీఎస్సీలో ఎంపిక అయిన నూతన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన నూతన ఉపాధ్యాయులను సన్మానించిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారులు, ఉమ్మడి కూటమి నేతలు కూడా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం తీసుకున్న మెగా డీఎస్సీ నిర్ణయం యువతకు అపార ప్రయోజనం చేకూరిందని, ఇది రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి దారితీసిందని ప్రశంసించారు. ఈ మెగా డీఎస్సీ ద్వారా ఎంతోమంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. పల్నాడు జిల్లాలో 975 మందికి పైగా మెగా డీఎస్సీలో ఎంపిక అయి, ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఇది జిల్లా యువతకు గొప్ప గుర్తింపు అని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఈ చర్యలతో రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేసింది అని వారు తెలిపారు. పల్నాడు జిల్లా విద్యార్థులు మెగా డీఎస్సీలో అద్భుతంగా పోటీపడి, ఎంపికైనారన్నారు. స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ) సెకండరీ గ్రేడ్ టీచర్స్ ( ఎస్ జి టీ ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ ( టీ జీ టీ ) వంటి పదాల్లో జిల్లా నుంచి వందలాది మంది విజేతలు ఉన్నారన్నారు. ఈ యువ ఉపాధ్యాయులు రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తును రూపొందించే బాధ్యులు అని ప్రతిభలను ప్రోత్సహించారు. ఆయన సన్మాన సమయంలో ప్రతి ఉపాధ్యాయుడికీ శుభాకాంక్షలు తెలిపి, వారి కెరీర్‌లో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా బ్రాంచ్ చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ మార్గదర్శకత్వంలో జరిగింది. జిల్లా విద్యా అధికారి ఎల్. చంద్రకళ మాట్లాడుతూ, మెగా డీఎస్సీ ద్వారా పల్నాడు జిల్లాలో విద్యా నాణ్యత పెరిగిందన్నారు. 975 మంది కొత్త ఉపాధ్యాయులు చేరడంతో స్కూళ్లలో బోధనా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఉమ్మడి కూటమి నేతలు కూడా కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ చార్యలను కొనియాడారు. కార్యక్రమం ముగిసిన తర్వాత, నూతన ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకుని, ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, స్థానిక నేతలు కూడా హాజరయ్యారు.

# లక్ష్మీపురం రచ్చబండలో ఉత్సాహం

**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ ఆందోళన**


**వేటపాలెం, సిటిజన్ టైమ్స్ అక్టోబర్ 18**

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూః విద్య, వైద్య రంగాలు పేదలకు అందుబాటులో ఉండేలా చేసిన వైయస్సార్ వారసత్వాన్ని కూటమి ప్రభుత్వం చెరపాలంటూ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గట్టిగా ఎదిరించాలని అన్నారు. ప్రజా విద్య, ప్రజా వైద్యం బలహీనమైతే సమాజం నష్టపోతుందని హెచ్చరించారు.వేటపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నా విషయంలో అనుకున్నదాని కంటే ఎక్కువే జరిగింది







ఎవరి జీవితం ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చెప్పలేం. లైఫ్ లో ఏదీ ప్లాన్ చేసి రాదు అని అంటోంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. జీవితం ఊహించని మలుపులు తీసుకుంటుందని, అది మనల్ని ఎవరూ ఊహించని ప్రదేశాలకు తీసుకెళుతుందని చెప్పింది. తన కెరీర్ విషయంలో తన ఇమాజినేషన్ కు మించి జరిగిందని ఆమె కొత్త సినిమా బైసన్ ప్రమోషన్స్ లో భాగంగా ఓ సందర్భంలో తెలిపింది.అవును, కరక్టే ఆమె విషయంలో అదే జరిగింది. ఒక్కటైనా మంచి సినిమాలో నటించాలని కెరీర్ ప్రారంభించిన ఆమెకు, గడిచిన 10ఏళ్లలో అనేక మంచి క్యారెక్టర్లు పడ్డాయి. ఈ ఒక్క ఏడాదిలోనే అనుపమ కీలక పాత్ర పోషించిన డ్రాగన్, జానకీ వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ, పరదా, కిష్కిందపురి సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. ఈ నాలుగు సినిమాలు నాలుగు విభిన్న కథలు. నాలుగింట్లో అనుపమ నాలుగు వైవిధ్యమైన రోల్స్ చేసింది.ఇక ఈ ఏడాది ఆమె ఐదో సినిమా కూడా రానుంది. ఆమె హీరోయిన్ గా- చియన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ హీరోగా నటించిన బైసన్ రేపు థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలో సినిమా గురించి పలు విషయాలు అనుపమ షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే విధి గురించి అనుపమ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ సినిమా డైరెక్టర్ మారి సెల్వరాజ్ తో గతంలో పెరియేరుమ్ పేరుమాల్ అనే తమిళ సినిమా మిస్ చేసుకుంది. దీంతో అనుపమ కొన్నేళ్లుగా నిరాశ చెందింది.ఆయనతో పని చేసే అవకాశం మళ్లీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిందట. అలా కొన్నేళ్లకు మళ్లీ అదే డైరెక్టర్ తో బైసన్ లో నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నేను ప్రేమమ్ చేసినప్పుడు, నాకు సినిమా గురించి ఏమీ తెలియదు. ప్రతిదీ కొత్తగా, ఏదో మాయాజాలంగా అనిపించింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత, బైసన్ ఫొటో షూట్ సమయంలో నేను మళ్లీ అలాగే ఫీల్ అయ్యాను. అని అనుపమ చెప్పింది. అని తన పదేళ్ల కెరీర్ ను సింపుల్ గా వివరించింది.కాగా, ఇప్పుడు ఆమె కొత్త సినిమా బైసన్ విడుదలకు రెడీ అయ్యింది. రేపే థియేటర్లలోకి వస్తున్నా.. అనుమలో ఎలాంటి ఆందోళన, భయం కనిపించడం లేదు. ఆమె ప్రశాంతంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అతిగా ఆలోచించడం లేదు. ఫలితం ఏదైనా స్వీకరించడానికి రెడీ అన్నట్లు కనిపించింది. ఆ క్రంలోనే విధి తనను ఊహకు మించి ఉన్నత శిఖరాల్లోకి తీసుకెళ్లిందని చెప్పింది.

## ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి.. రషీద్ ఖాన్ PSL ను బాయ్‌కాట్ చేస్తున్నాడా..?



ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరు దేశాల సైన్యాలు ఒకవైపు పోరాడుతుంటే.. ఇప్పుడు క్రికెట్ పైన కూడా యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్ తో నవంబర్ లో ఉన్న ట్రై సీరీస్ ను రద్దు చేసుకుంటున్నట్లు ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. తమ దేశ ఆటగాళ్ల మృతిపై ఆఫ్ఘాన్ క్రికెటర్లు సీరియస్ గా ఉన్నారు. అయితే కెప్టెన్న రషీద్ ఖాన్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నిజంగా రషీద్ ఖాన్ పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడా..? ఈ ఆఫ్ఘాన్ కెప్టెన్ ఇచ్చిన సంకేతం ఏంటో తెలుసుకుందాం. ఇండియాలో ఐపీఎల్ ఎలాగో పాకిస్తాన్ లో పాకిస్తాన్ సూపర్ లీగ్ ) ఉంటుంది. ఈ లీగ్ లో ఇండియా ఆడకపోయినా కొన్ని దేశాల ప్లేయర్లు ఆడుతుంటారు. అయితే ఈ సారి పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు సంకేతాలిచ్చాడు రషీద్ ఖాన్. తన ఎక్స్ (ట్విట్టర్) ప్లాట్ ఫామ్ బయో నుంచిPSL ఫ్రాంఛైజీ పేరు తొలగించడం హాట్ టాపిక్ గా మారింది. లాహోర్ ఖలండర్స్ ఫ్రాంఛైజీలో సభ్యుడిగా ఉన్న రషీద్ ఖాన్.. దాన్ని తన బయో నుంచి తొలగించిన న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పాకిస్తాన్ ఏరియల్ స్ట్రైక్ లో ముగ్గురు లోకల్ క్రికెటర్లతో పాటు ఐదు మంది పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. బోర్డర్ లో పక్టిక ప్రావిన్స్

సమీపంలో జరిగిన ఈ దాడిలో కబీర్, సిగ్బతుల్లా, హరూన్ అనే క్రికెటర్లు షరానా లో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి వస్తుండగా దాడి జరిగింది. పాక్ దాడిపై పిరికిపంద చర్యగా ఆగ్రహించిన రషీద్ ఖాన్.. లేటెస్టుగా లాహోర్ ఖాలండర్స్ ను బయో నుంచి డిలీట్ చేయడం.. పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడనే రూమర్స్ కు కారణమయ్యింది. ఇప్పటికే ట్రై సీరీస్ ను రద్దు చేస్తున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అయితే సీరీస్ యదావిధిగా కొనసాగుతుందని పాక్ క్రికెట్ బోర్డు అనౌన్స్ చేసింది. నవంబర్ లో ఈ సీరీస్ జరుగుతుందో లేదో చూడాలి.

## గిల్?ను చూస్తే భయమేస్తోంది.. టీ20 కెప్టెన్సీ లాగేసుకుంటాడేమో..!

# సూర్య కుమార్ యాదవ్ కామెంట్స్ వైరల్



ఇప్పుడంతా శుభ్?మన్ గిల్ ఎరా నడుస్తోంది. వన్డే, టెస్టు కెప్టెన్సీ బాధ్యాతలు చేపట్టాక ఇండియాకు ఒక ధోనీ, ఒక రోహిత్ తరహాలో.. మరో లాంగ్ స్టాండింగ్ కెప్టెన్ దొరికాడని ఇప్పటికే క్రికెట్ కమ్యూనిటీలో చర్చ జరుగుతోంది. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి గిల్ గుకు బాధ్యతలు అప్పగించడం వెనుక.. టీమిండియా సారథ్యం బాధ్యతలు పూర్తిగా గిల్ చేతికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో సాటి క్రికెటర్లు గిల్ ను చూసి అభద్రతాభావానికి గురవుతున్నారేమో అనుకునేలా సూర్యకుమార్ యాదవ్ చేసిన కామెంట్స్ చర్చకు దారితీశాయి.

అవును.. సూర్య కుమార్ సరదాగా అన్నాడో లేక మనసులో మాట బయటపెట్టాడో కానీ.. ఈ టీ20 కెప్టెన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికే వన్డే, టెస్టు కెప్టెన్సీ పగ్గాలు గిల్ చేతికి వెళ్లాయి. టీ20 కెప్టెన్సీ కూడా నా నుంచి లాగేసుకుంటాడేమో అనే భయం నాలో మొదలైంది.. అంటూ సూర్య అనటం షాకింగ్ కు గురిచేసింది. నేను అబాద్ధం చెప్పడం లేదు. ప్రతి ఒక్కరిలో భయం ఉంటుంది. నాలో కూడా ఆ ఫియర్ ఉన్న మాట నిజం. అయితే ఆ ఫియర్ నన్ను మరింత మోటివేట్ చేసేలా ఉంది కానీ.. ఈర్ష్య పడే ఫియర్ కాదని అన్నాడు. గిల్ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ కావడం సంతోషంగా ఉంది. మా ఇద్దరి మధ్య ఫీల్డ్ లో మంచి సాంగత్యం ఉంటుంది. గిల్ ఎదుగుదల నన్ను మోటివేట్ చేస్తుంది.. అంటూ చెప్పుకొచ్చాడు సూర్య. ఇలాంటి పరిస్థితులకు కామన్.. నేను ఫస్ట్ మ్యాచ్ ఏం ఆడట్లేదు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. మరింత హార్డ్ వర్క్ చేయడానికి ప్రయత్నిస్తా. జట్టు కోసం కష్టపడటం.. అందుకోసం సిన్సియర్ గా పనిచేసుకుంటూ వెళ్లడమే నా పని.. అంటూ తన మనసులోని మాట బయటపెట్టాడు.

## నేటి నుంచి టీమిండియా-ఆసీస్ వన్డే సిరీస్... ట్రోఫీతో కెప్టెన్ల పోజులు



**భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్**

**పెర్త్ వేదికగా జరగనున్న తొలి మ్యాచ్**

**ఇరు జట్లకు కొత్త కెప్టెన్లు**

క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రేపు (అక్టోబర్ 19, ఆదివారం) పెర్త్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇరు జట్లను కొత్త కెప్టెన్లు నడిపిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీమిండియాకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ సారథ్యం వహిస్తుండగా, ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ నాయకత్వం వహిస్తున్నారు.తొలి వన్డేకు ముందు ఇరు జట్ల కెప్టెన్లు శుభ్‌మన్ గిల్, మిచెల్ మార్ష్ శనివారం నాడు సిరీస్ ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ సిరీస్‌లోని మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి.

**సిరీస్ పూర్తి షెడ్యూల్**

తొలి వన్డే: అక్టోబర్ 19, ఆదివారం - పెర్త్ స్టేడియం, పెర్త్

రెండో వన్డే: అక్టోబర్ 23, గురువారం - అడిలైడ్ ఓవల్, అడిలైడ్

మూడో వన్డే: అక్టోబర్ 25, శనివారం - సిడ్నీ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ

CITIZENS TIMES TELUGU DAILY Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony,visakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 RNI No: APTEL 28868/2009